


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 9 అక్టోబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 309

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



# కొలువుల పండుగ

## DSC - 2024

## 11,062 ఉపాధ్యాయ నియామకాలు




**తేదీ**

09 అక్టోబర్, 2024
04:00 PM

**వేదిక**

ఎల్బీ స్టేడియం,
హైదరాబాద్



నియామక పత్రాలు అందజేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి
**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి** గారు

## ప్రజాపాలనలో నెరవేరుతున్న యువత కలలు

**6,956** — 31 జనవరి, 2024
నర్సింగ్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు

**441** — 07 ఫిబ్రవరి, 2024
సింగరేణిలో కారుణ్య నియామకాలు

**13,444** — 14 ఫిబ్రవరి, 2024
పోలీస్, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, జైళ్ల శాఖ

**1,997** — 15 ఫిబ్రవరి, 2024
లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, పీజీటీలు

**5,192** — 04 మార్చి, 2024
లెక్చరర్లు, టీచర్లు, మెడికల్ సిబ్బంది

**687** — 26 సెప్టెంబర్, 2024
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు

**1,635** — 06 అక్టోబర్, 2024
లైబ్రేరియన్లు, పీఈటీలు, ఏఈఈలు, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు

**కొలువుల తెలంగాణ.. యువత భవితకు చిరునామా!**

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# జీహెచ్ఎంసీ ప్రజావాణిలో గందరగోళం...

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జీహెచ్ఎంసీలో ప్రజావాణి గాడి తప్పుతోంది. సమయానికి అధికారులు రాక.. ఫిర్యాదులు పరిష్కారం కాక పౌరులు మండిపడుతున్నారు. సోమవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం కాగా, ఒకరిద్దరు మినహా ఉన్నతాధికారులు అందుబాటులో లేరు.

అప్పటికే పదుల సంఖ్యలో వచ్చిన పౌరులు.. అధికారులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 గంటల వరకు కూడా కొన్ని విభాగాల అధిపతులు రాలేదు. దీంతో ఎవరికి తమ సమస్య చెప్పుకోవాలో అర్థం కాక అయోమయానికి గురయ్యారు. ప్రజావాణిలో గందరగోళ వాతావరణం నెలకొందని తెలుసుకున్న కమిషనర్ ఆమ్రపాలి మధ్యాహ్న 12 గంటల తరువాత హడావిడిగా విచ్చేశారు.

పౌరులు ఆమె వద్ద అసహనం వ్యక్తం చేశారు. రెండు గంటల క్రితం వచ్చాం.. ఇప్పటివరకు వేచి చూడాలా..? అధికారులు అందుబాటులో లేకుంటే ఎలా అని కొందరు పేర్కొన్నారు. ఇప్పటికే ఐదారుసార్లు వచ్చాం.. ప్రతిసారి చూస్తాం.. చేస్తామంటున్నారు ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదని ఇంకొందరు అధికారులతో వాగ్వాదానికి దిగారు. వారికి ఆమ్రపాలి సర్దిచెప్పి విజ్ఞప్తులు స్వీకరించారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో భారీగా ఫిర్యాదులు వచ్చాయి. 90 మంది నేరుగా, తొమ్మిది మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

అక్రమ నిర్మాణాలపై 22, రెండు పడకల ఇళ్లకు సంబంధించి 59, ఆస్తి పన్ను వివాదాలపై 5, ఐటీ, హెల్త్, జోనల్, సర్కిల్ కార్యాలయాలకు సంబంధించి సమస్యలపై ఒక్కో విజ్ఞప్తి వచ్చింది. జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మరో 49 ఫిర్యాదులు వచ్చాయి. కేంద్ర, జోనల్ కార్యాలయాల్లో జరిగిన ప్రజావాణిలో 139 ఫిర్యాదులు వచ్చినట్టు జీహెచ్ఎంసీ ప్రకటించింది.



# ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాబోధన..

## రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

● మూసీపై రాజకీయ విమర్శలు తగదు
● మూసీపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు ● డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిప్పు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్ధాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశించిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తున్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు.



బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

# ఏం బాధపడకండి.. ఆ రోడ్డు తెరిపించే బాధ్యత నాదే..

## మన్సూరాబాద్ -పోచంపల్లి రోడ్డు తప్పక తెరిపిస్తా.. : ఎంపీ ఈటల రాజేందర్




తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: విజయవాడ జాతీయ రహదారిపైన ఉన్న ట్రాఫిక్ను అదిగమించేందుకు పోచంపల్లి- మన్సూరాబాద్ వరకు ఉన్న పాత రోడ్డు తెరిపించే బాధ్యత నాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆయన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి క్రీడా అధికారులు శ్రీ సాయినగర్కాలనీ వద్ద మూసివేసిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గతంలో ఉన్న పాత రోడ్డు మ్యాపును ఈటలకు చూపించారు. రోడ్డును మూసి వేయడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను, ట్రాఫిక్ సమస్యలను ఎంపీకి వివరించారు. దాదావు వంద సంవత్సరాలుగా ఉన్న రోడ్డును కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా) ఏర్పాటుతో అధికారులు రోడ్డుకు అడ్డంగా గోడను కట్టి మూసివేశారని తెలిపారు.

ప్రజలకు కలుగుతున్న అసౌకర్యంపై దాదావు 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని నర్సింహారెడ్డి ఎంపీకి వివరించారు. అయినా అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ నగరానికి దూరాన్ని తగ్గించేదిగా ఉన్న మన్సూరాబాద్- పోచంపల్లి రోడ్డును కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తెరిపించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నా రు. ఈ రోడ్డును తెరిపించడం వల్ల విజయవాడ జాతీయ రహదారిపైన ట్రాఫిక్ తగ్గుతుందన్నారు.

ఫోన్లో ఫారెస్టు అధికారులతో మాట్లాడారు. పాత రోడ్డును వదిలి రోడ్డుకు ఇరువైవుల గోడ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్రెడ్డితో పాటు పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు. దిల్సుఖ్నగర్: కాలనీవాసులంతా ఐక్యమత్యంతో సమస్యలపై పోరాటం చేసినప్పుడే కాలనీలు త్వరగా అభివృద్ధి చెందుతాయని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీ కమ్యూనిటీహాల్లో ఆ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాలనీ 50 ఏళ్ల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చెరువు లోతట్టున ఉన్నటువంటి పీ అండ్ టీ కాలనీ తరచు ఇబ్బందులు పడుతున్న వరదనీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపుతానని హామీనిచ్చారు. రాజ్యసభసభ్యుడు అనిల్కుమార్యాదవ్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారుల కలయికతో ఏర్పడిన పీ అండ్ టీ కాలనీ యాభై వసంతాల వేడుక జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి సుభద్రదేవి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్మహేశ్వర్రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి నిర్మల, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మున్నంగి అశోక్ కుమార్, వేణుగోపాల్, మున్నాయాదవ్ పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

● కసరత్తులు ముమ్మరం చేసిన ప్రభుత్వం ● మంత్రుల ఆధ్వర్యంలో కీలక చర్చలు ● డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో..మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించింది. మంగళవారం నాడు సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో రవాణా శాఖ, పీఆర్ ఆర్డీ ఉన్నాధికారుల సమావేశం జరిగింది. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చలు జరిపారు. రవాణా శాఖ స్పెషల్ సెక్రటరి వికాస్ రాజ్, కమీషనర్ ఇలంబర్తి, పీఆర్ ఆర్ డీ సెక్రటరి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, టీజీ ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు. సీఎం సొంత జిల్లా మహబూబ్ నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీం నగర్ లను ఎంపిక చేసారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే




ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

# మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు

## రేవంత్‌కు మందకృష్ణ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ రేపు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయాలని.. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని నేతలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు.

వివేక్, వినోద్ ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా.. వంశికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ మారి వచ్చిన వివేక్ కుటుంబంలో రెండు సీట్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి వాళ్లతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. కడియం శ్రీహరిని తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డే చెప్పారని.. సిట్టింగ్ ఎంపీ అయిన పసునూరు దయాకర్ను టికెట్ రాకుండా అడ్డుకున్నారని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని విరుచుకుపడ్డారు. ఎస్సీ వర్గీకరణ జరగకుండా ఎలాంటి నియామకాలు జరపవద్దని కోరామన్నారు. వర్గీకరణ లేకుండానే రేపు 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వబోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోల్పోకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నారన్నారు. మాల సామాజికవర్గానికి చెందిన మల్లిఖార్జున్ ఖర్గే, కొప్పుల రాజు ఆగ్రహానికి గురై పదవి కోల్పోవాలా అని రేవంత్ రెడ్డి మాదిగ ఎమ్మెల్యేలతో అన్నారని ... అవసరమైతే త్వరలో ఆ ఎమ్మెల్యేల పేర్లు బయట పెడుతానని అన్నారు. రేవంత్ రెడ్డి మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ నెల 15న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు సమావేశమై భవిష్యత్తు కార్యాచరణపై బీసీ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ను చూసి గర్వపడుతున్నానని.. దామోదర్ రాజనర్సింహను చూసి సిగ్గుపడుతున్నా అని అన్నారు. బీసీ సమావేశాలకు హాజరై కులగణన జరిగే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని పొన్నం ప్రభాకర్ గట్టిగా చెబుతున్నారన్నారు. బీసీల ప్రయోజనాల కోసం పొన్నం ప్రభాకర్ ధైర్యంగా మాట్లాడుతున్నారని చెప్పారు. మాదిగ కోటాలో మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ మాదిగల ప్రయోజనాల కోసం మాట్లాడటం లేదని మండిపడ్డారు. జాతి ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని.. లేకపోతే బయటకు రా దామోదర రాజనర్సింహ అంటూ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

# గల్ఫ్ కార్మికునికి భరోసా - 5లక్షల ఆర్థికసాయం

## బాధిత కుటుంబానికి అండగా తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి; గల్ఫ్‌లో చనిపోయిన బాధిత కుటుంబానికి 5లక్షల ఆర్థికసహాయం అందించడానికి మార్గదర్శకాలు విడుదల చేసినా సిఎం రేవంత్ రెడ్డి గారికీ మా గల్ఫ్ కార్మికులందరి తరవున దన్యవాదాలు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు దన్యవాదాలు. నా జీవితంలో మరిచిపోలేని రోజు నా సైనికుల జీవితాశయం నెరవేరింది గల్ఫ్ లో చనిపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం 5లక్షల ఆర్థికసాయం చేసి భరోసానివ్వలే అని నిర్విరమంగా చేసిన పోరాటం విజయతీరలకు దగ్గరయ్యింది. దీనిని చట్టం చేయడామే మిగిలింది.గత పది సంవత్సరాల పోరాటకాలంలో ఎవరు చేయలేనిది గల్ఫ్ కార్మికుల ఆత్మీయులు ఆది శ్రీనివాస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేసిన కృషి ఫలితంగా ప్రభుత్వం నుండి గల్ఫ్ కార్మికులకు కావాల్సిన భరోసా అందింది.అవును ఇంతకుముందు కేసీఆర్ సైతం చెయ్యలేనిది రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసింది. వారికీ మన గల్ఫ్ కార్మికులందరం దన్యవాదాలు చెప్పాల్సిందే. మనం పోరాడింది దీనికోసమే కదా. మన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం మంచిచేసినోడు గొప్పోడు అది ఎవరైన ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసి చూపింది వారికీ దన్యవాదాలు చెప్పాల్సిందే ఇంకా మనకు కావాల్సినవి అడిగి పోరాడి సాదించుకోవాల్సిందే. అసలు పట్టించుకునే వాడే లేకుండే మన పోరాట ఫలితంగా మనకోసం మంచి చేస్తున్నప్పుడు దన్యవాదాలు అంటూ మన డిమాండ్లు ప్రేమతో సాధించుకోవాల్సిందే. ప్రాణం పెట్టీ పోరాడిన సైనికులకు గల్ఫ్ సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికీ దన్యవాదాలు తెలిపారు.వచ్చే బడ్జెట్ లో మన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి సంపూర్ణ ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేసేలా నేను నా ప్రాణం పెట్టీ నిలబడతానన్నారు.



# హైదరాబాద్‌లో భారీ స్కాం..

## రూ.7 వేల కోట్లతో పరారైన డీబీ బ్రోకింగ్ కంపెనీ చైర్మన్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అధిక లాభాల పేరుతో డబ్బులు వసూలు చేసి రూ.7 వేల కోట్ల స్కాంకు పాల్పడిన డీబీ బ్రోకింగ్ కంపెనీపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ఈ స్కాం ప్రకంపనలు సృష్టిస్తోంది. డీబీ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ తమను మోసం చేసిందంటూ బాధితులు సైబరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అధిక లాభాలు ఆశ చూపి తమను మోసం చేశారని బాధితులు వాపోతున్నారు. వారి ఫిర్యాదు మేరకు డీబీ స్టాక్ బ్రోకింగ్ చైర్మన్ దీపాంకర్ బర్మన్తో పాటు పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్తోపాటు ముంబయి, బెంగళూరు, కోల్కతా, గౌహతి, ఢిల్లీలో కేసులు నమోదయ్యాయి. భారీగా పెట్టుబడులు పెట్టించి స్టాక్ బ్రోకింగ్ ద్వారా డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పడినట్టు బాధితులు తమ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. హైదరాబాదులోనే 20 వేల మంది బాధితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**స్కామ్ బయటపడిందిలా... :** హైదరాబాద్లోని మణికొండకు చెందిన 37 ఏళ్ల సాఫ్ట్వేర్ ఉద్యోగి షమై పంచాక్షర్ సెప్టెంబర్ 23న పోలీసులను ఆశ్రయించాడు. అసోం రాష్ట్రం గౌహతికి చెందిన దీపాంకర్ బర్మన్కు చెందిన డీబీ స్టాక్ బ్రోకింగ్లో రూ.11 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. లాభాలు తెస్తామని లాభాలు చూపించి అధిక మొత్తంలో డబ్బు తీసుకుని డీబీ బ్రోకింగ్ కంపెనీ తనను మోసం చేసిందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ప్రధాన నిందితుడు దీపాంకర్ బర్మన్ :** 2018లో కార్యకలాపాలు ప్రారంభించిన స్టాక్ బ్రోకింగ్, అధిక వడ్డీ రాబడితో పథకాలను అందించడం ద్వారా వేలాది మంది క్లయింట్లను ఆకర్షించింది. 120 % వడ్డీతో వార్షిక పథకం, 54%తో అర్ధ వార్షిక పథకం, 7% అందించే నెలవారీ పథకాలు వీరి సంస్థలో ఉన్నాయి. అయితే, జులై 2024 నుంచి తమకు చెల్లింపులు ఆగిపోయాయని పెట్టుబడిదారులు తెలిపారు. డిబి స్టాక్ బ్రోకింగ్ హైదరాబాద్లోని కె.పి.హెచ్.బి. కాలనీలో ఒక శాఖను కలిగి ఉంది. ఇక్కడ చాలా మంది ఈ పథకంలో పెట్టుబడి పెట్టారు. ఈ స్కామ్తో సంబంధం ఉన్న మరో వ్యక్తి జగదీష్పై కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఉదాహరణకు, విశ్వజీత్ సింగ్.. డీబీ స్టాక్ బ్రోకింగ్ కంపెనీలో రూ. 36.8 లక్షలు పెట్టుబడి పెట్టాడు. వడ్డీ చెల్లింపుల్లో రూ.16.2 లక్షలు మాత్ర మే ఇచ్చారు. అసలు చెల్లించలేదు. అదేవిధంగా, డిసెంబర్ 2022లో రూ. 88.5 లక్షలు పెట్టుబడి పెట్టిన గంటాడి హరీష్ పాక్షిక వడ్డీ చెల్లింపులను అందుకున్నాడు. అతని అసలు కూడా బాకీ ఉంది.

పరారీలో..మోసానికి పాల్పడిన దీపాంకర్ బర్మాన్ తన కార్యాలయానికి తాళం వేసి 21 ఆగస్టు 2024న గౌహతి నుంచి పారిపోయాడు. అతను ఆస్ట్రేలియాలో తలదాచుకున్నట్లు సమాచారం. దీంతో దీపాంకర్ను పట్టుకోవడం కష్టంగా మారింది. సైబరాబాద్ పోలీసులు బర్మాన్తో పాటు అతని సహచరులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : టిపిటియఫ్





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత రాష్ట్ర ప్రభుత్వ ఏక పక్ష విధానాలు అమలు లో భాగంగా స్దానికతను లేకుండా చేసిన జి.ఓ.317 బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.అశోక్ కుమార్, పి. నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్దానికత కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో స్దానికత లేకుండా చేసిన పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో 317 జి.ఓ. బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు డి.యస్. సి. 2024 ఉపాధ్యాయ నియమకాల కంటే ముందుగా 317 జి. ఓ. బాధితులందరికీ స్దానికత మరియు స్పౌజ్ ఆధారంగా జిల్లాలకు కేటాయింపులు చేసి వారికి న్యాయం చేయాలని వారా ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ వివిధ గురుకులాల్లో 317 జి.ఓ. అమలు వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు కూడా న్యాయం చేయాలని వారా ప్రకటన తెలిపారు.

## బీసీ జాతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మండలం, గురువన్నపేట గ్రామానికి చెందిన బీసీ కురుమ మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనపై దుండగుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిన్న సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసిన సంబంధిత కార్యక్రమ మీడియా కవరేజ్ ను ఈరోజు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ఒక ఓసి కులానికి చెందిన వ్యక్తి బీసీలను ఉద్దేశించి అడుక్కునేవారు దానం చేసే వారిని విమర్శిస్తారా ఇదెక్కడి రాజకీయం రా బాబు అని అనుచిత వ్యాఖ్యలు చేసిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఈ రోజు సిద్దిపేట జిల్లా, బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల శ్రీనివాస్ కురుమ ఫిర్యాదు చేశారు.

# పెరిగిన జీతాలు అమలు చేయండి

● జేఎన్టీయూహెచ్ కాంట్రాక్టు అధ్యాపకుల ● మూడో రోజుకు చేరిన దీక్షలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ లోని కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ పెరిగిన జీతాలను అమలు చేయాలన్న డిమాండ్‌తో మూడవ రోజు రిలే నిరసన దీక్షను చేయడం జరిగింది. ఈ రోజు నిరసనలో భాగంగా కాంట్రాక్టు అధ్యాపకులు ప్రిన్సిపాల్ ఆఫీసు ముందు సామూహిక భోజనం చేసి తమ నిరసన నీ తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీఓ 11 సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయి కమిటీ నియమించినందుకు ఇన్చార్జ్ వైస్ చాన్సర్ కి ధ్యవాదములు తెలియచేస్తూ గతం లో వేసిన కమిటీలు సమస్య పరిష్కారం చేయలేదు కాబట్టి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఈ నిరసనలు కొనసాగుతాయి అని తెలియచేయడం జరిగింది. తెలంగాణ పెద్ద పండుగ అయిన దసరా లోపు జీఓ లను పూర్తి స్థాయిలో అమలు పరచి మరియు పెండింగ్‌లో ఉన్న దాదాపు 19 కోట్ల రూపాయల బయకాలను చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్ ఖన్నా, నరేందర్ రెడ్డి, కరుణాకర్, రాజేష్, శ్రవణ్, పావని, మానస, సంపత్, శరత్, రంజిత్, బాలరాజు, దేవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com





విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 309

బుధవారం | 9 అక్టోబర్ 2024 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం శుద్ధ షష్ఠి ఉ.7.21, మూల రా.1.40, వర్జ్యం ఉ.9.10 నుంచి 10.49 వరకు తిరిగి రా.12.01 నుంచి 1.40 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.23 నుంచి 12.10 వరకు

## హర్యానాలో కమలం

# హ్యాట్రిక్

### అంచనాలకు మించి రాణించిన కాషాయ దళం



- పార్లమెంట్ ఎన్నికల షాక్ నుంచి కోలుకున్న కమలం శ్రేణులు
- మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో పోరాడేందుకు నైతిక స్థైర్యం
- హర్యానా గెలుపుతో బీజేపీ ఖాతాలోకి 13వ రాష్ట్రం
- మోడీ-షా ద్వయాన్ని ఎదుర్కోవడం సులువుకాదని చాటిన ఎన్నికలు

హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు బీజేపీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. రానున్న మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో పోరాడేందుకు ఆ పార్టీ శ్రేణుల్లో నైతిక స్థైర్యాన్ని పుంజుకొనేలా చేశాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రౌండ్లు ముగిసేకొద్దీ బీజేపీకి ఊరట లభించింది. ఈసారి పోలింగ్ జరిగిన రెండు రాష్ట్రాల్లో కాషాయ దళం అంచనాలకు మించి రాణించింది. దీంతో ఓ రకంగా ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిలిన షాక్ నుంచి కోలుకొన్నట్లైంది.

6 లో

## కాంగ్రెస్ కొంప ముంచిన 'జిలేబీ' వ్యూహం



6 లో

- కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్యలో ఓ జిలేబీ
- జాట్‌ల ప్రసన్నం కోసం రాహుల్ గాంధీ జిలేబీ పాచిక
- హస్తం పార్టీకి కౌంటర్‌గా జిలేబీలను పంచుతున్న బీజేపీ
- మీడియాలో 'జిలేబీ' స్టోరీ వైరల్

## హర్యానాలో 'పట్టు'



6 లో

- 6015 ఓట్లతో అనూహ్య గెలుపు
- విజయంపై మొదటిసారి స్పందించిన వినేష్
- ప్రజలు నాకిచ్చిన ప్రేమను ఎప్పటికీ నిలబెట్టుకుంటా : వినేష్

## మూసీ ప్రక్షాళన, మెట్రో రెండో దశకు

# సహకరించండి



9 లో

- పలువురు కేంద్ర మంత్రులను కలసిన తెలంగాణ సిఎం
- కేంద్రానికి సీఎం రేవంత్ స్పెషల్ రిక్వెస్ట్
- సీఎస్‌ఎంపీని అమృత్ 2.0లో చేర్చాలని విజ్ఞప్తి

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన కీలకమైన ప్రాజెక్టులపై కేంద్రమంత్రితో చర్చించారు. హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్ మూసీ సహా సివరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల నిర్మాణం, మెట్రో రైలు విస్తరణకు సంబంధించి ప్రాజెక్టులపై రాష్ట్రానికి సహకరించాలని కోరారు. సీసీఎంపీని అమృత్ 2.0 లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్రమంత్రిని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో ఏళ్లనాటి మురుగు శుద్ధి వ్యవస్థే ఉందని, ప్రస్తుత అవసరాలకు ఆ వ్యవస్థ ఏమాత్రం తగినట్లుగా లేదని వివరించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రూల్స్ అందరూ

# పాటించాల్సిందే



- ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తాం
- ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలను అధ్యయనం చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు-7లో

## ఇకపై ఇంటర్నేషనల్ విద్య

- రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు
- పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలకు ప్రాధాన్యం
- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి పెండింగ్ బిల్లులు రూ.114 కోట్లు విడుదల
- పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తాం
- మూసిపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు
- డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు.



2 లో

## తెలంగాణలో

# పాగా వేస్తాం


- ఓబీసీల మద్దతుతో హర్యానాలో బీజేపీ గెలుపు
- రాష్ట్రంలో బీసీల జనాభా 54 శాతం..వారి మద్దతు కూడగట్టితే అధికారం ఖాయం
- బీసీలు విశ్వసించేది ఆర్.కృష్ణయ్యనే
- ఆయనను పార్టీలోకి తీసుకోవాలని అధిష్టానం మంతనాలు

బీజేపీ హర్యానాలో గెలుపుతో ఆ పార్టీ వర్గాలు సంబురాల్లో మునిగితేలుతున్నాయి. ఆ రాష్ట్రంలో ఓబీసీల మద్దతుతో స్పష్టమైన మెజార్టీని సాధించిన బీజేపీ అధికారం చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన కాంగ్రెస్ తామే అధికారంలోకి వస్తామని కన్న కలలు ఆవిరి అయ్యాయి.



7 లో

## అంతా ఇంతే!




అనవసరంగా ఎగ్జిట్ పోల్స్ చూసి సంబురాలు చేసుకున్నాం

## కశ్మీర్‌లో కూటమికే

# పట్టం

- ఒకప్పుడు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చిన ప్రజలే
- తాజా ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల ముందు బారులు తీరిన వైనం
- ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తీరు మార్పునకు సంకేతం



6 లో

# 10న సద్దుల బతుకమ్మ

- అత్యంత ఘనంగా నిర్వహిస్తాం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంత కుమారి

హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై దాదాపు పదివేల మంది మహిళలచే ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.



7 లో

## మోడీజీ.. యుద్ధం ముగింపునకు మద్దతివ్వండి



6 లో

- ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు
- ఇజ్రాయెల్- హమాస్‌ల యుద్ధం ప్రారంభమై ఏడాది పూర్తి
- ప్రపంచ నేతలలో భారత ప్రధాని మోడీ ముఖ్యమైన నేత
- యుద్ధం ముగింపునకు భారత నాయకత్వం అత్యంత అవసరం

## భౌతికశాస్త్రంలో ఇద్దరికి

# నోబెల్



- హెూప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు పురస్కారం
- ఈనెల 14 వరకు కొనసాగనున్న నోబెల్ పురస్కారాలు
- రేపు రసాయనశాస్త్రం విభాగంలో ఎంపిక
- గురువారం సాహిత్య విభాగంలో విజేతల ప్రకటన

వివరాలు-6లో

మనిషికి ఊపిరితిత్తులు ఎంత ముఖ్యమో భూగోళ పర్యావరణానికి అటవీ సంపద అంతే ప్రధానం. అటవీ సంపదలో దట్టమైన హరిత సంపదలు, అందులో అంతర్భాగమైన జీవజాతులు లేదా వన్యప్రాణులు వస్తాయి. అడవుల్లో ఉండే జంతు వృక్షజాలం మానవాళికి వెలకట్టలేని మేలును చేస్తున్నది. మానవ ప్రమేయం లేకుండా స్వతంత్రంగా అడవులలో జీవించే వృక్ష జంతుజాలాన్ని వన్యప్రాణులుగా పిలుస్తారు. వన్యప్రాణుల్లో భారీ ఏనుగులు, జిరాఫీలు, రైనోలతో మొదలు పక్షులు, క్రిమికీటకాలు, సూక్ష్మజీవులు వస్తాయి. 1952లో ఏర్పాటు చేసిన భారత "జాతీయ వన్యప్రాణుల మండలి" చొరవతో వన్యప్రాణి సంరక్షణ చట్టం–1972 తీసుకువచ్చి దేశవ్యాప్తంగా వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు ఉద్యమంలా సాగుతున్నాయి. దేశవ్యాప్తంగా వన్యప్రాణులను అటవీ సంపదగా కాపాడుకుంటూ, జీవవైవిధ్యాన్ని పదిలపరుచుకోవాలనే అవగాహన సమాజంలో కల్పించడానికి ప్రభుత్వాలు, పభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు

## వన్యప్రాణుల సంరక్షణతోనే విపత్తుల కట్టడి!

కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. వన్యప్రాణులను ఆహారంగానే కాకుండా జంతు అవయవాలు, కలపఅక్రమ వ్యాపారం కోసం చట్టాలను ఉల్లంఘించి వేటాడం/ నరకడం జరుగుతున్న మాట కఠిన వాస్తవం.వన్యప్రాణి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించే సదుద్దేశంతో ప్రతి ఏటా భారత ప్రభుత్వం అక్టోబర్ 2నుండి 8 వరకు "ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాల"ను ప్రతిష్టాత్మకంగా చేబడుతున్నది. అడవుల నరికివేతను కట్టడి చేస్తూ, జాతీయ ఉద్యానవనాలు, జీవవరణ నిల్వలు, వన్యప్రాణి అభయారణ్యాలు ఏర్పాటు చేయడం ద్వారా జీవ వైవిధ్యం కాపాడబడి, పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇవ్వనున్నదన్న అవగాహన కలిగి ఉండాలి. 68వ ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాలు–2024 థీమ్గా "ప్రజలను భూగోళంతో కలుపడం డిజిటల్ విలక్షణత, వన్య ప్రాణుల పరిరక్షణ" అనబడే అంశం తీసుకోబడింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతియేటా 5,500 రకాలైన జీవజాతులను స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమంగా విక్రయిస్తున్నారని తేలింది. వన్య ప్రాణుల పరిరక్షణతోనే జీవ వైవిధ్యం నెలకొంటూ, కాలుష్యం తగ్గించబడి, పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుంది. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ నేతృత్వంలో సదస్సులు, సమావేశాలు, కార్యశాలలు, పలు రకాలైన పోటీలు, గోడ పత్రికల విడుదల, వీధి నాటికలు, జంతు మరియు పక్షుల ప్రదర్శనశాల (జూలు) సందర్శనలు, వన సందర్శనలు, వనమహోత్సవాలు, వన్యప్రాణి పుస్తక పఠనం, వన్యప్రాణుల వీడియోలు చూపించడం, స్వచ్ఛ భారత్, పర్యావరణ వేదికలతో ముఖాముఖి లాంటి వేదికల ద్వారా ప్రజలకే కాకుండా విద్యార్థిలోకానికి వన్యప్రాణుల పరిరక్షణ అవసరాన్ని వివరిస్తారు. ఈ వారోత్సవాలలో వన్యప్రాణి పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు, చట్టాల అమలులో పటిష్టత, అవసరమైన నూతన చట్టాల రూపకల్పన, జీవ సంరక్షణ అవసరం, అభయారణ్యాల ఏర్పాటు, జాతీయ ఉద్యానవనాల స్థాపన, అడవుల నరివేతను వ్యతిరేకించడం వంటి అంశాలలో లోతైన చర్చలు జరుగుతాయి.

ఇండియా అడవుల్లో 91,797 రకాలైన జంతుజాతులు, 46,340 రకాల వృక్షజాతులు ఉన్నాయి. వీటికి తోడుగా 2,634 రకాల చేపల జలజాతుల సంపద మన దేశంలో ఉన్నది. ప్రపంచంలోని జీవజాతుల్లో 80 శాతం వరకు జీవవైవిధ్యం కలిగిన జంతు సంపద మన దేశంలోనే ఉంది. వీటిలో క్షీరదాలు, పక్షులు, సరిస్పాలు, ఉభయచరాలు లాంటి జీవుల అపారసంపద మన అడవులకు, మానవాళికి ఎనలేని సేవలందిస్తున్నాయి. ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన కేరళ అడవుల వరకు అపార జీవ వైవిధ్యంతో అటవీ గొర్రెలు, మేకలు, పులులు, చిరుతలు, అడవి దున్నలు, గేదెలు, అటవీ పిల్లులు, జింకలు, లంగూర్స్, కోతులు, గాడిదలు, ముళ్ళ పందులు, దుప్పులు, కుందేళ్ళు, నక్కలు, ముంగీసలు, హైనాలు, గబ్బిలాలు, కుక్కలు, పలు రకాల పాములు, మొసళ్ళు, ఒంటెలు, ఏనుగులు, సింహాలు, తాబేళ్ళు, ఖల్లులు, వైవిధ్యభరిత 2000 రకాల పక్షులు, ఖడ్గమృగాలు, అపార క్రిమికీటకాలు లాంటి అసంఖ్యాక జంతుజాలం మన అడవుల సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తున్నాయి. మన జాతీయ జంతువుగా టైగర్, జాతీయ పక్షిగా నెమలి గుర్తించబడినవి. మన దేశంలో అనేక అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, జంతు నిల్వల అడవులు ఉన్నాయి. టైగర్ ప్రాజెక్ట్ పథకంలో భారతంలో 21 టైగర్ రిజర్వులు నిర్వహించబడుతున్నాయి. అతి పెద్ద జీవ వైవిధ్యం కలిగిన 12 దేశాలలో భారత్ ఒకటిగా పేరు తెచ్చుకుంది. మన దేశంలోని ఈస్టర్న్ హిమాలయాలు, వెస్టర్న్ ఘాట్స్ అంతర్భాగంలో ప్రపంచపు 20 శాతం జంతుజాలం ఉంది. ఇండియాలో 3.64 శాతం భారత భూభాగంలో 1.2 లక్షల చదరపు కిలోమీటర్ల పరిధితో 553 అభయారణ్యాలు ఉన్నాయి.

స్వార్థపూరిత మానవుడు వన్యప్రాణుల అక్రమ వ్యాపారం పేరుతో పలు రకాలైన క్షీరదాలు, సరీసృపాలు, పక్షులు మరియు చేపలను వేటాడుతూ, జీవ వైవిధ్యానికి ఎనలేని నష్టాన్ని కలిగిస్తున్నాడు. జీవ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు, ఆహార చక్ర గమనానికి, జీవ వైవిధ్య పరిపుష్టికి, వృక్షరాజ్య విస్తరణకు, పర్యావరణ శుద్ధికి, వన్య జంతువు సంతాన స్థిరాభివృద్ధికి, పలు రకాలైన కాలుష్యాల కట్టడికి, వృక్షజంతుజాలల వైవిధ్యానికి కాపాడటానికి, పర్యాటకరంగ అభివృద్ధికి, క్రీడలు(ఫిషింగ్, వేట) పరిశోధనలు మొదలగు అంశాలకు వన్యప్రాణుల సంరక్షణ అత్యంత అవసరమని గమనించాలి. వన్యప్రాణులతో మానవాళికి ప్రాణభయం, వాహనాల ధ్వంసం, సాధుజంతులపై దాడి, పంటచేను విధ్వంసం, క్రిమికీటకాలతో పంట తెగుళ్ళు వంటి నష్టాలు కూడా ఉన్నాయి. అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాలు (అడవులు కాలిపోవడం, భూకంపాలు, వరదలు, తీవ్ర కరువు లాంటి), పారిశ్రామికీకరణ, డ్యాముల నిర్మాణం, రోడ్లు వేయడం, రైలు మార్గాలు, జలాశయాల రూపకల్పన, అక్రమ సంపాదనకు జంతు వేట, అటవీ సంపద దుర్వినియోగం, పర్యావరణ కాలుష్యం, భూతాపం, ఓజోన్ పొర పలుచబడడం లాంటి కారణాలతో అటవీ జంతుజాలానికి ప్రమాదం పొంచి ఉన్నది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నైపుణ్య 'తెలంగాణ' దిశగా అడుగులు

- రాజకీయ నినాదంగా మారిన "ఉద్యోగ, ఉపాధి కల్పన"
- ఆ దిశగానే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- చొరవ చూపిస్తున్నాఆశించిన స్థాయిలో అందని ఫలితాలు
- ఎంప్లాయిమెంట్ కోసం నిరుద్యోగుల కు తప్పని పడిగాపులు
- ఉద్యమ ఆకాంక్షలు నెరవేరేలా వేగం పెంచాల్సిందే

అంబీర్ శ్రీకాంత్
81859 68059.

'విద్యార్థుల ఎగుమతి, నిరుద్యోగుల దిగుమతి చేయగల చదువుల రేవులు యూనివర్సిటీలు' అని ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్ ఏనాడో చెప్పారు. అది అక్షర సత్యంగా నిరూపితమవుతూనే ఉంది. కాగా, ఆ వర్సిటీల్లో నుంచి బయటకు వస్తున్న విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్(నైపుణ్యాలు నేర్పి) వారి జీవితాల్లో గుణాత్మక మార్పు ఉద్యోగ, ఉపాధి కల్పనకు మెండైన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలోని రేవంత్రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్టు కనబడుతోంది.
ఏండ్లుగా "ఉద్యోగ, ఉపాధి కల్పన" అనేది రాజకీయ నినాదంగానే ఉండిపోతున్న క్రమంలో సమస్య మూలాన్ని తొలగించకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదని ప్రభుత్వం గుర్తించినట్టుంది. ప్రైవేటు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయం ప్రభుత్వాలు చొరవ చూపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఎంప్లాయిమెంట్ అయితే జనరేట్ కావడం లేదు. దీనికి ప్రధాన కారణం నైపుణ్యలోపాలే. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ యువకులలో ఇండస్ట్రీకి సరిపోయే స్థాయిలో స్కిల్స్(నైపుణ్యాలు) లేకపోవడం. దీనికి ప్రభుత్వాలు తమ వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం "స్కిల్ వర్సిటీ" ఏర్పాటుకు పూనుకుంది.
ఐటీఐలను ఏటీసీలుగా ఆధునీకరించే ప్రక్రియకు శ్రీకారం చుడుతోంది. ప్రభుత్వ ఆలోచనలు స్వాగతించదగినవి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ రకాల టెక్నికల్ కోర్సులు అందించాలనే సదుద్దేశం స్పష్టంగా అర్థమవుతోంది. ఫలితంగా ఉపాధి కల్పనకు కొంత మేరకైనా అడుగులు పడుతాయి.
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో "నీళ్లు–నిధులు–నియామకాలు" నినాద త్రయం ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నాలుగు కోట్ల మంది యువత ఆకాంక్ష తమ ఉద్యోగాలు తమకు దక్కాలన్నదే. కాగా, రాష్ట్రం ఏర్పడిన తర్వాత యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనలో తోడ్పాటును అందించేందుకు ప్రభుత్వం బలమైన ఆలోచన చేయలేదన్నది సుస్పష్టమౌతోంది. ఉద్యోగ క్యాలెండర్ లేమి, కేసులు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామ్స్ నిర్వహణలో ఫెయిలందనే ఆరోపణలతో వంటి తప్పదాలు గత పదేండ్లలో కనబడ్డాయి. ఈ క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓ వైపు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ చేపడుతూనే.. ప్రైవేటు రంగంలో ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో వర్సిటీలను నెలకొల్పి.. టెక్నికల్ స్కిల్స్ నేర్పాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టడం పట్ల విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫోర్త్ సిటీ ఏర్పాటుతో పాటు నూతన టెక్నాలజీ కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ) ఏఐ సిటీని హైదరాబాద్లో ఏర్పాటు చేసి.. గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వ ప్రతిపాదనలు, సాఫ్ట్వేర్ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు హబ్ గా హైదరాబాద్ను మార్చాలనే ప్రభుత్వం తపనను ప్రతి ఒక్కరూ స్వాగతించించి.. అభినందించవలసిందే.
నైపుణ్యలేమితో ఆర్థిక వ్యవస్థలో భాగం కాలేకపోకపోతున్న యువత దేశానికి అడ్వాంటేజ్ కావలసిన డెమొగ్రఫిక్ డివిడెండ్ డిస్అడ్వాంటేజ్గా మారుతోంది. ప్రతి ఒక్కరూ తమకు మంచి వేతనంతో కూడిన సురక్షితమైన ఉద్యోగాలు కావాలని కోరుకుంటున్నారు. కానీ, అందుకు తమ వద్ద కావలసిన నైపుణ్యం ఉందా? అనే ప్రశ్నను తమకు తాము వేసుకోలేకపోతున్నారు. పైగా చక్కటి శాలరీతో కూడిన ఉద్యోగాలు లేవని అంటున్నారు. భారతీయ జనాభాలో మూడింట రెండొంతుల మంది పని చేసే వయస్సులో ఉన్నారు. వారి వయస్సు 15–65 ఏండ్ల మధ్య ఉంటుంది. కానీ, పని చేసే వయస్సులో ఉన్న వారికి వేతనంతో కూడిన పని దొరకక వారి శక్తి పూర్తిగా వృథా అవుతోందని ఓ సర్వేలో తేలింది. ఫలితంగా వారు ఆర్థిక వ్యవస్థలో భాగం కాలేకపోతున్నారు. ఏటా దాదాపు 50లక్షల మంది యువత



శ్రామికశక్తిలో చేరుతున్నారు. కానీ వారిలో చాలా మందికి వేతనంతో కూడిన పని దొరకడం లేదు. తాజా సర్వే ప్రకారం దేశంలో 15– 29 ఏండ్ల మధ్య ఉన్న ప్రతి ఆరుగురిలో ఒకరు నిరుద్యో గులుగా ఉన్నారు. నిరుద్యోగులందరిలో సెకండరీ పాఠశాల పూర్తి చేసిన యువత నిష్పత్తి 2000లో 54 % ఉండగా, అది 2022 నాటికి66 % కి పెరిగింది. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం క్లరికల్ ఉద్యోగాల్లో కొన్ని వందల ఖాళీలను భర్తీ చేయాలని యోచిస్తున్నట్టు ప్రకటించగానే వేలాది మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, పీహెచ్డీ చేసిన వాళ్లు కూడా అప్లయ్ చేసుకుంటున్నారు. మరోవైపున లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతూనే వృథాగా ఏండ్లు గడుపుతున్నారు. యువతీ యువకులు సైతం తమ ఆసక్తి(అభిరుచి), నైపుణ్యం ఏంటో గుర్తించాని, ఇందుకుతల్లిదండ్రులు, గురువుల సహకారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏ విషయంలో తమకు ఆసక్తి ఉందో తెలుసుకుని దానిలో నైపుణ్యం పెంచుకున్నట్టైతే తప్పకుండా ఆ రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు. 'నవ భారతం', 'యువ భారతం','నైపుణ్య భారతం'గా మారాలంటే అందరి భాగస్వామ్యం తప్పనిసరి.. ఆ దిశగా దేశంలోని రాష్ట్రాలన్నీ కూడా యువతో నైపుణ్యాలను వెలికితీసేందుకు, పెంపొందించేందుకు తమ వంతుగా చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# బతుకమ్మ పండుగకి ఖండాంతర గుర్తింపు

- సంప్రాదాయాలు,సాంస్కృతిక జీవనవిధానానికి చాటింపు
- తెలంగాణ ఫ్లవర్ పెస్ట్ వెల్ కమిటీ"' పేరుతో సెయింట్ లూయిస్ నగరంలో ఆటా పాట
- బతుకమ్మ వేడుకలో ప్రకృతి పరంగా పరవశించిన అమెరికా
- జానపద వైవిధ్యం గల బతుకమ్మ పాటల పోటీలు
- భారీగా బహుమతులు అందించిన అక్కడి తెలంగాణ వాసులు

మేరుగు రాజయ్య
9441440791

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా(యుఎస్ఎ)లో తెలుగు ప్రజలు దాదాపుగా 12,39, 000 మంది నివసించుచున్నారు. సాధారణంగా మానవులు వలసపోయి జీవించినప్పుడు తమ ఆహారపు అలవాట్లు, సంప్రదాయాలు,సాంస్కృతిక జీవనవిధానాన్నే కొనసాగిస్తారు.తెలుగు ప్రజలు కూడా తమ సాంస్కృతిక , సామాజిక వారసత్వ పండుగలను వైయక్తికంగా, జనసంద్రంగా జరుపుకుంటున్నారు. అమెరికా కాలమానం ప్రకారంగా ఆదివారం సాయంత్రం (మన ఇండియాలో సోమవారం రాత్రి /ఉదయం 2గంటలు)మిస్సోరి స్టేట్ సెయింట్ లూయిస్ పట్టణం బ్రోమెసలిక్ పార్క్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగినవి. తెలంగాణ రాష్ట్రంలో అశ్వయుజ మాస శుద్ధ పాడ్యమిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకతో ప్రారంభమై తొమ్మిదవ రోజున సద్దుల/పెద్ద బతుకమ్మను గురువారం జరుపబోతున్నారు. కాని గురువారం అమెరికాలో ఉద్యోగ విధులను నిర్వహించవలసి ఉన్నందున ఈవీకెండ్ ఆదివారం సెలవు రోజున బతుకమ్మ వేడుకలు జరిపి నిమజ్జనం చేశారు. ఎవరింటిదగ్గర వారు ఇత్తడి,వెండి,స్టీల్ తాంబాళ్లల్లో గుమ్మడి,బీర ఆకులను పరచి రంగు, రంగుల చామంతి, పట్నం బంతి, గులాబీ, సీతమ్మవారి జడలు /పట్టు కుచ్చులు,ఇంగ్లీష్ ఆర్బు జిప్ టాక్,బేబ్స్ మమ్స్,కార్నేషన్ పువ్వులతో త్రికోణాకారంలో పేర్చి పసుపు గౌరమ్మ,గుమ్మడిపువ్వుతో అలంకరణను పూర్తి చేసి సెల్ఫ్ బండ మీద పెట్టి దీపారాధన చేశారు.అనంతరం సకుటుంబంతో పెద్ద బతుకమ్మను తోడు బతుకమ్మగా చిన్న బతుకమ్మను తీసుకుని కారులలో పార్క్ కు వచ్చారు .అమెరికాలో పార్క్ లు ఆహ్లాదకరముగా ఉంటవి.పార్క్ చుట్టూరా అడవిని తలపించేలా పెద్ద చెట్లు,మైదానమంతా పచ్చిక బయళ్లతో పరచుకుని, పిల్లలు ఆడడానికి రకరకాల క్రీడా పరికరాలు, ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్ సౌకర్యాలు ఉంటాయి.మహిళలు బతుకమ్మలను మధ్యలో పెట్టి వలయాకారంగా చుట్టూ తిరుగుచు బతకమ్మ బతకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... నానోము పండింది ఉయ్యాలో... నీనోము పండిందా ఉయ్యాలో... మావారు వచ్చిరి ఉయ్యాలో ... మీవారు వచ్చిరా ఉయ్యాలో! అంటూ ఒకరు పాడుతుంటే మహిళలందరూ ఏక కంఠంగా పాడినారు.అలాగే డి. జె రికార్డ్ పాటలను పెట్టి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోరస్ గా పాడి ఆడినారు.పురుషులు మాటమంతితో,పిల్లలను ఆడపించుచు, సంబాలించుచు బతుకమ్మ వేడుకలలో భాగస్వామ్యం అయినారు. మిస్సోరి స్టేట్ సెయింట్ లూయిస్ నగరంలో 36 మంది కలిసి "' తెలంగాణ ఫ్లవర్ పెస్ట్ వెల్ కమిటీ"' పేరుతో బ్రోమెసలిక్ పార్కులో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో దాదాపు మహిళలు, పిల్లలు,పురుషులు కలిసి 1800 మంది పాల్గొన్నారు.బతుకమ్మల అలంకరణ ప్రాతిపదికన ఫస్ట్, సెకండ్,థర్డ్ ప్రైజ్ లను అలాగే అమ్మమ్మల,నానమ్మల కాలంనాటి జానపద వైవిధ్యం గల బతుకమ్మ పాటలను ఆలపించిన మహిళలకు ఫస్ట్, సెకండ్,థర్డ్ ప్రైజ్ లను బహుకరించారు.అమెరికాలో ఉంటున్న బిడ్డ, అల్లుడు, కొడుకు, కోడలు దగ్గరికి వచ్చిన తల్లిదండ్రులు, అత్తమామలు బతుకమ్మ వేడుకలను చూసి తెలంగాణలో పెద్ద బతుకమ్మ పండుగను చూసినట్లుగా ఉన్నదని ముచ్చటపడినారు.
అమెరికాలో కూడా బతుకమ్మ పండుగకు ఇప్పుడు అనువైన కాలం.కాన్ /మొక్కజొన్న,సోయాబీన్,గోధుమ మొదలగు పంటలు చేతికి వస్తాయి.ఎటూ చూసిన భూదేవి ఆకు పచ్చ చీరెను ధరించినట్లుగా చెట్లు,పచ్చిక బయళ్లు ఉంటాయి.నవంబర్ లో మంచు కురియడం మొదలవుతుంది. చెట్ల ఆకులన్నీ నేల రాలి ప్రకృతి బోసిపోయినట్లుగా ఉంటుంది. ప్రకృతి పరంగా కూడా అమెరికాలో బతుకమ్మ



వేడుకలకు అనుకూలంగా ఉంటుంది.తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యతను , పూలనే దైవంగా కొలుస్తూ,ప్రకృతిని పండుగగా సాంప్రదాయ వేడుకగా అమెరికా తెలుగు ప్రజలు బతుకమ్మ పండుగను జరుపుకుంటారు.వేడుకల నిర్వహణ బాధ్యతలను తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం,గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్, అమెరికన్స్ తెలుగు అసోసియేషన్ లు నిర్వహించుచుంటారు. అమెరికా నార్త్ కరోలినాలోని "'షార్లెట్ నగరంలో"'బతుకమ్మ పండుగకు అధికారకమైన గుర్తింపు నిచ్చారు. తెలుగు మాట్లాడే సమాజం వైద్యం, ఇంజనీరింగ్,రాజకీయాలు, న్యాయపరంగా నార్త్ కరోలినా పురోగతిలో భాగస్వామ్యం అవుచున్నారని ప్రభుత్వం శ్లాఘించింది.అలాగే తెలుగు ప్రజలందరూ వైభవోపేతంగా జరుపు కుంటున్న బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను గుర్తించిన"'షార్లెట్ నగర మేయర్ వి.అలెగ్జాండర్ వైల్స్,నార్త్ కరోలినా గవర్నర్ రాయ్ కూపర్ లు బతుకమ్మ పండుగ వేడుకలను ""'తెలంగాణ హెరిటేజ్ (వారసత్వం)వీక్""' గా అధికారికంగా "'ప్రకటించారు. బతుకమ్మ పండుగను భూమి,నీరు,చెట్లు/మొక్కలు, ప్రకృతిని మానవులు పంచుకునే స్వాభావిక సంబంధానికి సంబంధించిన వేడుకగా కొనియాడారు.రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరుగుచు ఒకే గొంతుతో పాడిన పాటకు తోటి మహిళలు కోరస్ గా అలపించడాన్ని వీక్షించడానికి ఇరుగుపొరుగు అమెరికన్స్ కూడా రావడాన్ని చూస్తుంటే రాబోయే కాలంలో బతుకమ్మ ప్రకృతి పరిరక్షణ బాధ్యతను కూడా పెంచుతుంది.

# పునరుత్పాదక ఉద్యోగకల్పనలో భారత్ భేష్

- 2023లో కల్పించబడ్డ ఉద్యోగాలు 1.67 కోట్లుగా నమోదు
- ఇది 18 శాతం వార్షిక పెరుదలకు సమానం
- ప్రపంచ సౌర, పవన సామర్థ్యంలో మూడింట రెండు వంతులు చైనాలోనే
- జలవిద్యుత్, పవన జీవ ఇంధనాల ర్యాంకుల్లో బ్రెజిల్ అగ్రస్థానం
- పర్యావరణ స్థిరత్వం వైపు భారతదేశ మద్దతు
- దేశవ్యాప్తంగా ఉపాధి కోసం కొత్త మార్గాలకు అన్వేషణ

జనక మోహన రావు దుంగ
8247045230

అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ (ఐఆర్ఇఎన్ఎ), అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) సంయుక్తంగా చేసిన విడుదలచేసిన నివేదిక 2024 విడుదలచేసింది. ఇది పునరుత్పాదక ఇంధన విస్తరణ, పారిశ్రామిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, లేబర్ మార్కెట్ కార్యక్రమాలకు సంబంధించిన ఉద్యోగాల సృష్టిని ప్రభావితం చేసే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విధానాలను నివేదిక అంచనా వేస్తుంది. ఇది పునరుత్పాదక ఇంధన రంగంలో ఉపాధి ధోరణుల యొక్క సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది. ఈ నివేదిక ప్రకారం పునరుత్పాదక శక్తిరంగంలో 2023లో కల్పించబడ్డ ఉద్యోగాలు 1.67 కోట్లుగా నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇవి 1.37కోట్లగా ఉన్నాయి. ఇది 18 శాతం వార్షిక పెరుదలకు సమానం. అయితే ప్రపంచవ్యాప్తంగా ఒకే తీరునలేదు. ప్రపంచ సౌర, పవన సామర్థ్యంలో మూడింట రెండు వంతులు చైనాలోనే ఉద్యోగాలు కల్పించబడ్డాయి. 70.4 లక్షల పునరుత్పాదక శక్తి ఉద్యోగాలతో చైనా అగ్రగామిగా ఉంది. ఇది ప్రపంచ మొత్తంలో 46 శాతానికి సమానం. తరువాత స్థానంలో 18 లక్షల ఉద్యోగాలతో యూరోపియన్ యూనియన్, 15.6 లక్షలతో బ్రెజిల్ ఉంది. యునైటెడ్ స్టేట్స్, ఇండియాలు ఒక్కొక్కటి దాదాపు పది లక్షల ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ ఫోటోవోల్టాయిక్స్ (పివి) రంగం నుండి బలమైన ప్రేరణ కొనసాగింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 72 లక్షల ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది. వీటిలో 46 లక్షలు చైనాలోనే ఉన్నాయి. ద్రవ జీవ ఇంధనాలు రెండవ అతిపెద్ద ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. తరువాత జలవిద్యుత్, పవన రంగాలలో ఉన్నాయి. జీవ ఇంధనాల ర్యాంకుల్లో బ్రెజిల్ అగ్రస్థానంలో ఉంది. ఈ రంగంలో ప్రపంచంలోని 28 లక్షల ఉద్యోగాలలో మూడవ వంతు వాటాను కలిగి ఉంది. విపరీతమైన ఉత్పత్తి ఇండోనేషియాను రెండవ స్థానంలో ఉంచింది. ఇది ప్రపంచ జీవ ఇంధనాల ఉద్యోగాలలో నాలుగింట ఒక వంతుకు సమానం. బ్రెజిల్, చైనా, భారతదేశం, పాకిస్తాన్, వియత్నాం పరిశ్రమలో అతిపెద్ద యజమానులుగా ఉన్నాయి. పవన రంగంలో, చైనా, ఐరోపాలు ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. టర్బైన్ తయారీ, ఇన్స్టాలేషన్లలో అగ్రగామిగా ఈ దేశాలు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 15 లక్షల ఉద్యోగాలకు వరుసగా 52 శాతం, 21 శాతం సహకారం అందించాయి. అపారమైన వనరుల ఉన్నప్పటికీ ఆఫ్రికా ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడిలో కొద్దిపాటి వాటాను మాత్రమే పొందుతోంది. ఇది 2023లో మొత్తం 3.24 లక్షల పునరుత్పాదక ఉద్యోగాలను మాత్రమే కల్పించాయి. 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలంటే ప్రపంచం వేగవంతంగా చర్యలు తీసుకోవాలి.
2023లో ఈరంగంలో మనదేశం మొత్తం 10.2 లక్షల ఉద్యోగాలను కల్పించింది. దేశంలో పునరుత్పాదక రంగంలో ఉద్యోగాల కల్పనలో జలవిద్యుత్ రంగం దాదాపు 4,53,000 ఉద్యోగాలను కల్పించి అగ్రగామిగా ఉంది. ప్రపంచ మొత్తంలో 20% వాటాను కలిగి ఉంది. చైనా తర్వాత రెండవది. భారతదేశంలోని సోలార్ పి.వి రంగం ఆన్ గ్రిడ్, ఆఫ్ గ్రిడ్ సిస్టమ్లలో దాదాపు 3,18,600 మంది ఉద్యోగులను కలిగి ఉంది. భారతదేశం 2023లో 9.7 గిగా వాట్ సౌర పివి సామర్థ్యాన్ని జోడించింది. కొత్త ఇన్స్టాలేషన్లు సంచిత సామర్థ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఐదవ స్థానంలో నిలిచింది. ఇది సంవత్సరం చివరి నాటికి 72.7 గిగా వాట్సుకి చేరుకుంది. భారతదేశం యొక్క కార్యాచరణ మాడ్యూల్ తయారీ సామర్థ్యం 2023లో 46 గిగా వాట్స్ గా ఉంది. 2024లో 58 గిగా వాట్స్ కి పెరుగుతుందని అంచనా వేయబడింది. అదేవిధంగా వోల్టాయిక్ సెల్ తయారీ సామర్థ్యం 2023లో 26 గిగా వాట్స్ గా ఉంది. 2024లో 32 గిగా వాట్స్ కి చేరుతుందని అంచనా వేయబడింది. దీనితో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత రెండవ అతిపెద్ద పివి తయారీదారుగా అవతరించింది. 2023లో గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ పివిలో 2,38,000 ఉద్యోగాలను కలిగి ఉందని అంచనా వేసింది. ఇది 2022 నుండి 18% పెరుగుదల. ఆఫ్ గ్రిడ్ సోలార్ సెక్టార్లో దాదాపు 80,000 మంది పనిచేశారు.



భారతదేశం 2023లో 44.7 గిగా వాట్స్ సంచిత పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. 2023లో దేశం 2.8 గిగా వాట్స్ పవన సామర్థ్యాన్ని జోడించింది. ఇది ఐదు సంవత్సరాల మందవృద్ధి తర్వాత గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. భారతీయ పవన రంగం 2023లో సుమారు 52,200 మందికి ఉపాధిని కల్పించింది. దాదాపు 40% కార్యకలాపాలనిర్వహణలో, 35% సంస్థాపనలో ఉంది. 2023లో భారతదేశంలోని పునరుత్పాదక ఇంధన రంగంలో 10.2 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు, ఇందులో హైడ్రోపవర్, సోలార్ ఫోటోవోల్టాయిక్లు అత్యధిక వ్యక్తులకు ఉపాధిని కల్పించాయి. దానికి అదనంగా, పవన శక్తి 52,000 ఉద్యోగాలను సృష్టించింది, లిక్విడ్ బయోఫ్యూయల్స్ 35,000, సాలిడ్ బయోమాస్ 58,000 ఉద్యోగాలను అందించాయి. సోలార్ హీటింగ్, కూలింగ్ సెక్టార్లో 17,000 మందికి ఉపాధి లభించింది. బయోగ్యాస్ 85,000 ఉద్యోగాలను సృష్టించింది. పునరుత్పాదక వనరుల నుండి వార్షిక విద్యుత్ ఉత్పత్తి పునరుత్పాదక శక్తి కోసం భారతదేశం యొక్క అంకితభావం ఇటీవలి సంవత్సరాలలో వార్షిక విద్యుత్ ఉత్పత్తి ధోరణులలో స్పష్టంగా కనిపిస్తుంది.
భారతదేశం అనేక రకాల కార్యక్రమాల ద్వారా స్థిరమైన ఇంధన భవిష్యత్తును వేగవంతం చేస్తోంది. ముఖ్య కార్యక్రమాలలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, పి.యం కుసుమ్, పియం సూర్య ఘర్ పథకాలు ఉన్నాయి. ఈ ప్రయత్నాలు పునరుత్పాదక శక్తిని స్వీకరించడమే కాకుండా గణనీయమైన ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తాయి. ప్రపంచ పునరుత్పాదక శక్తి రంగంలో శ్రామికశక్తి 2022లో 1.37 కోట్ల నుండి 1.62 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలకు భారతదేశం గణనీయమైన సహకారం అందించింది. భారతదేశంలో పునరుత్పాదక శక్తి వృద్ధి చెందుతూనే ఉంది. ఇది ఆర్థిక వ్యవస్థను పెంచడమే కాకుండా లక్షల మందికి స్థిరమైన జీవనోపాధిని కూడా సృష్టిస్తోంది. హరిత భవిష్యత్తును రూపొందించడంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తుంది. ఇంధన స్వాతంత్ర్యం, పర్యావరణ స్థిరత్వం వైపు భారతదేశం యొక్క ప్రయాణానికి మద్దతు ఇస్తుంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఉపాధి కోసం కొత్త మార్గాలను తెరుస్తుంది.

# ప్రచారానికి పరిమితమైన రైతు సంక్షేమ పథకాలు

డా. ముచ్చుకోట . సురేష్ బాబు
9989988912

మంచి వ్యవసాయ ఫలసాయ పద్ధతులను రైతులకు చేరువ చేయడంలో ప్రభుత్వం ఉదాశీనత వైఖరి పనికి రాదు. గత పది సంవత్సరాలుగా హార్టికల్చర్ హబ్ గా రూపాంతరం చెందిన రాయలసీమ జిల్లాలో మంచి దిగుబడి, చీడ పీడలకు శాశ్విత పరిష్కారం, సేంద్రియ సాగు, నీటి వనరులపై, భూసారం పై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. రాయలసీమలో కమర్షియల్ క్రాప్స్ చీని, బొప్పాయి, దానిమ్మ,జామ, అరటి, సపోటా, కళింగర, దోస విస్తారంగా పండిస్తున్నారు. మూడు సంవత్సరాల కిందట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధు క్రాంతి పథకం భ్రాంతి గా మిగిలిపోయింది. భూమి పైన తేనెటీగ లేకపోతే మానవ మనుగడ అంతరించి పోతుందన్న జ్ఞానం ఇక్కడి అధికారులకు లేకుండా పోయింది. తేనెటీగల పెంపకానికి రైతులకు, నిరుద్యోగులకు తక్షణమే తర్ఫీదు ఇచ్చి పెద్ద ఎత్తున తేనె సేకరణ కేంద్రాలు, మంచి దిగుబడి ఇచ్చే కెమికల్ ఫార్మింగ్ తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయానికి పెద్ద ఎత్తున పెంపొందించాలి. తేనెటీగల పెంపకంతో ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. తేనెటీగలు పరపరాగ సంపర్కం చేస్తాయి. దీంతో పైరులో ఫలదీకరణ జరిగి అధిక దిగుబడులు వస్తాయి. గృహ వైద్యానికి తేనె దివ్యౌషధంగా ఉపయోగపడుతుంది. ఇందుకు భారీ పెట్టుబడులు అవసరం లేదు. నిర్వహణకు ఎక్కువ శ్రమించాల్సిన అవసరం లేదు. తేనె పరిశ్రమ వ్యవసాయ పనులకు అడ్డురాదు. విరామ సమయంలో చేసుకోవచ్చు. సొంత భూమి ఉండాల్సిన అవసరం లేదు.పెంచే ప్రదేశం చుట్టూ పూలు పండ్ల తోటలు ఉంటే చాలు. తేనెటీగల పెంపకం పై ఆసక్తి ఉన్న వారికి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ట్రైనింగ్ ఇవ్వాల్సిన అధికారులు అది మా పరిధిలోకి రాదు మీరు ఎంటమాలజీ అధికారిని సంప్రదించండి లేకపోతే స్థానిక హార్టికల్చర్ అధికారిని సంప్రదించండి. రెండు సంవత్సరాల నెలల క్రితం సమర్పించిన దస్త్రాలకు అతీగతీ లేదు. ఈ సంవత్సరానికి మీకు రాయితీ రాదు మీరు మళ్ళీ మూడు నెలల తరువాత కలవండి అని సెలవిస్తున్నారు. ఇక సంవత్సరం పొడువునా ఉండే నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం చిన్నకారు రైతులకు ఒక్కరూ లబ్ధిపొందలేదు. ఈ పథకం ఎవరు అధికారంలో ఉంటే వారికి కోటాను కోట్ల రూపాయలు రాజకీయనాయకులకు దళారులకు భోజ్యంగా రూపుదిద్దుకుంది. జిల్లాల్లో ఎవరెవరు లబ్ధి పొందారో బ్యాంకర్లు తెలియజేస్తే పథకం ఎంత లోపభూయిష్టం గా ఉందో తెలుస్తుంది. కరువు జిల్లాల్లో శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైనారు. నాబార్డు ద్వారా సన్నకారు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా తుంగలో తొక్కారు. జిల్లా కేంద్రంలో నాబార్డ్ ఆఫీసు ఎక్కడుందో తెలుసుకోవడం సామాన్య రైతులకు తీరని వ్యధ గా మారింది. ఐదు లక్షలు బ్యాంకు లోన్ కోసం మూడు సంవత్సరాలు ఐటి రిటర్న్స్ , కోలాటరల్ సెక్యూరిటీ, లీగల్ ఒపీనియన్ అన్నీ సిద్ధం చేసుకుని లంచం ఇస్తే పని జరుగుతుంది. సప్లై చైన్ మేనేజ్మెంట్ అధ్వాన్నంగా ఉంది. మార్కెట్ల లో దళారులదే పైచేయి. ఒక పక్క మార్కెట్ లో బంగారం ధర దగదగలాడుతోంది. మరోవైపు ఆ బంగారం ధరతో పోటీపడి ఉల్లి ధర ఘాటెక్కుతోంది. అయితే అందుకు భిన్నంగా టమాట, మిర్చీ రైతుల పరిస్థితి మాత్రం దయనీయంగా తయారైంది. ఆరుగాలం కష్టపడి పండించిన టమాటా మిర్చీ ధర రాక దిగాలు పడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.రాష్ట్రంలో పలు మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో ఈసారి టమాట పంట ఎక్కువ దిగుబడి ఉంది. అయితే ప్రస్తుతం టమాట రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది. మార్కెట్టుకు తీసుకువచ్చిన టమాటా ధర కిలో రెండు రూపాయలకు పడిపోవడంతో అక్కడక్కడ రైతులు రోడ్డుపై పారబోసి, పశువులకు మేతగా వేసి నిరసన వ్యక్తం చేశారు. రవాణా ఖర్చు విపరీతంగా పెరగడంతో సుదూర ప్రాంతాలల్లో మార్కెట్ కు సరుకు తరలించ లేక పోతున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ధరల స్థిరీకరణ అనేది లేదు, మూడు సంవత్సరాలుగా వ్యవసాయ పనులు రెట్టింపు అయ్యాయి. ఎంతో ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు ప్రారంభించిన కిసాన్ రైలు ఫోటో మ్యూజియంలో పెట్టుకోడానికి పనికొచ్చింది తప్ప ఏ ఒక్క రైతుకు పది పైసలు ఉపయోగం లేదని సూక్ష్మంగా గ్రహించారు. కోల్డ్ స్టోరేజి యూనిట్లు , ప్యాకింగ్ యూనిట్లు, వేర్ హౌస్ లు ఉత్పత్తి కులాలకు చెందిన రైతులకు ఒక్కటీ లేదు. జిల్లాలో మోతుబారి రైతులకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి ఇచ్చారు తప్ప రైతుల సంక్షేమం పట్టలేదు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం యొక్క గొప్ప మూలం అని, సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరం. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది . వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, ఓరిస్సా, చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్లలో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేది. పది సంవత్సరాల క్రిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణ ధాన్యాలు పండించే వారు, ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారు. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డు ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న రైతులకు ఎంతమేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్షా చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. ప్రభుత్వం తక్షణమే మార్కెట్ వ్యవస్థను గాడిలో పెట్టి సన్నకారు రైతులు తాము పండించిన పంట నిల్వచేసుకోవడానికి సోలార్ కోల్డ్ స్టోరేజ్, వేర్ హౌస్ నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. దళారులు బ్రోకర్ల నుంచి రైతులు నష్టపోకుండా సరుకు ఎక్కడికి రవాణా అవుతున్నది, వేలం పాటల్లో ఎవరు పాల్గొంటున్నారు,

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 584 పాయింట్లు, నిఫ్టీ 217 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి గట్టెక్కాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, క్రూడాయిల్ ధరలు, చైనా ఉద్దీపన చర్యల వంటి పరిణామాలతో ఆరు రోజులుగా వరుస నష్టాలు చవిచూసిన సూచీలు.. తిరిగి లాభాల బాటపట్టాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన స్టాక్స్లో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 600 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 25 వేల మార్కును అందుకుంది. రేపటి ఆర్బీఐ పరపతి విధాన నిర్ణయాల వెల్లడి నేపథ్యంలో మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సెన్సెక్స్ ఉదయం 80,826.56 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,050.00) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల బాట పట్టింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,763.28 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 584.81 పాయింట్ల లాభంతో 81,634.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 217.40 పాయింట్ల లాభంతో 25,013.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.96గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎల్అండ్టీ షేర్లు లాభపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్, బజాజ్ ఫిన్సర్వ్, జేఎస్డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.33 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2660 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## విశ్వాస్ కా దీప్తో ఒప్పో దీపావళి వేడుకలు




న్యూఢిల్లీ : ఈ దీపావళికి ఒప్పో తన కొత్త క్యాంపెయిన్ విశ్వాస్కా దీప్తో పండుగ స్ఫూర్తి కి మరింత వెలుగుల్ని తీసుకువచ్చింది. ఆకర్షణీయమైన ఫిలిం, కర్షణీయమైన డిజిటల్ అనుభవాల శ్రేణితో ప్రారంభించిన క్యాంపెయిన్ భారతదేశం వ్యాప్తంగా ప్రత్యేకమైన దీపావళి వేడుకలను అన్వేషిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం సారాంశాన్ని ప్రబోధిస్తుంది. "ప్రతి దీపావళి విశ్వాసపు దీపాన్ని వెలిగిస్తుంది" అనే సందేశంతో, ఈ పండుగ సీజన్లో ప్రజలను, సముదాయాలను అనుసంధానం చేసే లోతైన నమ్మకాన్ని, ఆకాంక్షలను వేడుక చేసుకుంటుంది.

"చ విశ్వాస్కా దీప్ తో, మేము దీపావళి విభిన్న సాంస్కృతిక సారాన్ని ఒకచోటకి తీసుకువస్తున్నాము. "ప్రతి దీపావళి విశ్వాసపు దీపాన్ని వెలిగిస్తుంది" అనే సందేశం దీపావళి సమయంలో కుటుంబాలు, స్నేహితులు మరియు సంఘాలను విశ్వాసాన్ని, ఆశల వెలుగు ఎలా ఏకం చేస్తుందో తెలియజేస్తుంది. ప్రచారంలో భాగంగా, మేము వివిధ ప్రాంతాల నుండి దీపావళిని అన్వేషించడానికి మరియు వారి స్వంత ఏఐ-నడిచే పండుగ పోస్టర్లను రూపొందించేందుకు స్మార్ట్ఫోన్ వినియోగదారులను అనుమతించే ఇంటరాక్టివ్ మైక్రోసైట్ను రూపొందించాము. అదే విధంగా ఒప్పోబ్రాండ్ మార్కెటింగ్ హెడ్ కరణ్ దువా మాట్లాడుతూ, "మన్నికైన మరియు విశ్వసనీయ స్మార్ట్ఫోన్ల ద్వారా మా వినియోగదారులకు ప్రీమియం అనుభవాలను అందించేందుకు ఒప్పో నిబద్ధతతో నమ్మకం మరియు స్థితిస్థాపకత సెంటిమెంట్ ప్రతిధ్వనిస్తుంది" అని వివరించారు.

## అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీలో పి.జి డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ అడ్మిషన్లు




విజయవాడ : బెంగళూరులోని అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ - ఎడ్యుకేషనల్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ కు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఒక సంవత్సరం పార్ట్ టైమ్ ప్రోగ్రామ్ మూల్యాంకనం రంగంలో సిద్ధాంతం మరియు అభ్యాసం యొక్క సమతుల్య మిశ్రమం. ఆన్లైన్, క్యాంపస్ కాంపోనెంట్లను కలిపి బ్లెండెడ్ మోడ్లో అందించనున్నారు. మూల్యాంకనాల సంస్కృతిలో సానుకూల మార్పును తీసుకురావడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు మరియు స్వభావాలను అందించడం ద్వారా విద్యా రంగంలో పనిచేసే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ విద్యావేత్తలు, విద్యా అధికారులు మరియు ఇతర నిపుణులతో సహా కీలక భాగస్వాముల మధ్య సామర్థ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. కనీసం రెండేళ్ల పాటు విద్యలో పనిచేసే నిపుణుల కోసం ఈ ప్రోగ్రామ్ ను రూపొందించారు. వారు ఉపాధ్యాయులు, అకడమిక్ కోఆర్డినేటర్లు, టీచర్ ఎడ్యుకేటర్లు, కరిక్యులమ్ డిజైనర్లు, టెస్ట్ పేపర్ డెవలపర్లు, పాఠ్యపుస్తక రచయితలు, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్లు, అసెస్మెంట్ ప్రాక్టీషనర్లు మరియు ఏదైనా ఇతర ఎన్జీవో ప్రొఫెషనల్స్ కావచ్చు.

## తక్షణ క్రెడిట్ కోసం ఫోన్పేతో ఐసిఐసిఐ భాగస్వామ్యం




డిజిటల్ చెల్లింపుల కంపెనీ యాప్లో ప్రీ-అప్రూవ్డ్ కస్టమర్లకు యుపిఐ పై తక్షణ క్రెడిట్ను అందించడానికి ఫోన్పేతో తాముభాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఐసిఐసిఐ బ్యాంక్ ప్రకటించింది ఐసిఐసిఐ బ్యాంక్ మిలియన్ల కొద్దీ ప్రీ-అప్రూవ్డ్ కస్టమర్లు ఫోన్పే యాప్లో తక్షణమే షార్ట్ టర్మ్ క్రెడిట్ లైన్ని యాక్టివేట్ చేయడానికి మరియు యుపిఐ లావాదేవీల కోసం అతుకులు లేకుండా మరియు సురక్షితమైన పద్ధతిలో ఉపయోగించుకోవడానికి భాగస్వామ్యం అనుమతిస్తుంది. 45 రోజుల రీపేమెంట్ వ్యవధితో బ్యాంక్ యుపిఐ పై ?2 లక్షల వరకు క్రెడిట్ లైన్ను అందిస్తుంది.

ఐసిఐసిఐ బ్యాంక్ ప్రోడక్ట్ హెడ్-పేమెంట్ సొల్యూషన్స్ మిస్టర్. నిరాజ్ ట్రల్షావాలా మాట్లాడుతూ, "మిలియన్ల మంది కస్టమర్లకు అతుకులు లేకుండా మరియు సులభంగా క్రెడిట్ యాక్సెస్ను అందించడానికి ఐసిఐసిఐ బ్యాంక్లో మేము ఫోన్పేతో భాగస్వామిగా ఉన్నందుకు సంతోషిస్తున్నాము. పండుగ సీజన్లో, ఐసిఐసిఐబ్యాంక్ ప్రీ-అప్రూవ్డ్ కస్టమర్లు తమ పండుగ షాపింగ్ అవసరాల కోసం ఫోన్పే లో చెల్లింపులు చేయడానికి తక్షణమే క్రెడిట్ లైన్ను యాక్టివేట్ చేయవచ్చు. అతుకులు లేని డిజిటల్ క్రెడిట్ని అందించే లక్ష్యంతో, ఈ ఆఫర్ మా కస్టమర్ల వ్యక్తిగత బ్యాంకింగ్ అనుభవంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు.

ఫోన్పే పేమెంట్స్ హెడ్ మిస్టర్ దీప్ అగర్వాల్ మాట్లాడుతూ, "మా ప్లాట్ఫారమ్లో ప్రీ-అప్రూవ్డ్ ఐసి బ్యాంక్ కస్టమర్లకు యుపిఐ ఆఫర్పై క్రెడిట్ లైన్ను విస్తరించడానికి ఐసిఐసిఐ బ్యాంక్తో భాగస్వామ్యం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం ద్వారా వినియోగదారులు ఫోన్పే యాప్లో తక్షణమే పూర్తి డిజిటల్ వినియోగదారు అనుభవం ద్వారా సౌకర్యవంతమైన స్వల్పకాలిక క్రెడిట్ను పొందగలుగుతారన్నారు.

### శ్రీరామ్ ఫైనాన్స్ తన వినూత్న టూ-వీలర్ లోన్ సొల్యూషన్

## "టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్"




శ్రీరామ్ గ్రూప్కు చెందిన ఫ్లాగ్షిప్ కంపెనీ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈరోజు "టూ వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది వినూత్నమైన మరియు మొట్టమొదటిసారిగా ద్విచక్ర వాహన రుణ పరిష్కారం. ఈ శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ - చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై ఎస్ శ్రీ చక్రవర్తి మాట్లాడుతూ, "టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ను పరిచయం చేయడం మాకు గర్వకారణం, ఇది వినియోగదారులందరికీ వారి రెండు కొనుగోలు చేయడానికి గొప్ప ప్రయోజనాన్ని అందిస్తుంది. -పండుగ సీజన్లో, శ్రీరామ్ ఫైనాన్స్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన డీలర్గా ఉంది మరియు ఈ చొరవ తెలంగాణలో మన స్థానాన్ని పెంచుకోవడానికి సహాయపడుతుందన్నారు. టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ ద్విచక్ర వాహన రుణం కోసం కస్టమర్ అతను/ఆమె అర్హత పొందారో లేదో, అర్హత మొత్తం, వడ్డీ రేటు మరియు ఆ తర్వాత రుణం యొక్క కాల వ్యవధిని తెలుసుకోవడానికి తీసుకునే సమయాన్ని తగ్గించడానికి రూపొందించ బడింది. ఈ ప్రచారంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాల్లో హీరో, సుజుకి టివిఎస్ యమహా మరియు రాయల్ ఎన్ఫీల్డ్ వంటి భాగస్వామ్యంతో ఎక్స్ఛేంజ్ లోన్ మేళాలు కూడా ఉన్నాయి.

## 'ఇండియా కా సెలబ్రేషన్' విజేతలకు ఎల్జి సత్కారం




భారతదేశంలోని అగ్రగామి వినియోగదారు వస్తువుల బ్రాండ్లలో ఒకటైన ఎల్జీ ఎలక్ట్రానిక్స్, "ఇండియా కా సెలబ్రేషన్" ప్రచారంలో భాగంగా, కొంపల్లి నివాసి ఇంటీరియర్ డిజైనర్ అయిన శ్రీ మహేందర్ కుమార్ మరియు ఈసిఐఎల్ నివాసి వ్యాపారవేత్త మురళి నల్లా, విజేతలుగా ప్రకటించినందుకు ఆనందంగా ఉంది. వారు బజాజ్ ఎలక్ట్రానిక్స్ & రిలయన్స్ డిజిటల్ నుంచి ఎల్జీ ఉత్పత్తులను కొనుగోలు చేసిన తర్వాత ఎల్జీ డ్రీమ్ హోమ్ ప్యాకేజీని గెలుచుకున్నారు.

"ఇండియా కా సెలబ్రేషన్" ప్రచారం పండుగ సీజన్లో కస్టమర్లకు సంతోషాన్ని మరియు ఉత్సాహాన్ని అందించడానికి రూపొందించబడింది, మొత్తం ?51 కోట్ల విలువైన బహుమతులతో ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఈ ఆకర్షణీయమైన బహుమతులలో భాగంగా, ఎల్జీ సైడ్ బై సైడ్ ఫ్రిజ్, ఓఎల్ఈడీ టీవీ, ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్, మైక్రోవేవ్ ఓవెన్, వాటర్ ప్యూరిఫైయర్ మరియు ఎయిర్ కండిషనర్ వంటి వినియోగదారు వస్తువులతో కూడిన ఎల్జీ డ్రీమ్ హోమ్ ప్యాకేజీని ప్రతి రోజు గెలుచుకునే అవకాశం కస్టమర్లకు ఉంటుంది.

విజేతలను అభినందిస్తూ, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా తెలంగాణ ఆర్బిహెచ్కే . శశి కిరణ్ రావు, "మా 'ఇండియా కా సెలబ్రేషన్' ప్రచారం కస్టమర్లకు మరింత సంతోషాన్ని పంచడం మరియు పండుగ సీజన్ను మరింత ఆత్మీయంగా మార్చడం గుర్తించినది. ఎల్జీ యొక్క బ్రాండ్ తత్వశాస్త్రం 'లైఫ్'స్ గుడ్', మా వినూత్న ఉత్పత్తుల ద్వారా జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. మహేందర్ కుమార్ మరియు మురళి నల్లా లకు హృదయపూర్వక అభినందనలు, రూ. 5,00,000 బహుమతి గెలుచుకున్నందుకు. ఇది నిజంగా మహేందర్, మురళి మరియు వారి కుటుంబాల కోసం 'లైఫ్'స్ గుడ్' క్షణం" అని అన్నారు.

## వివో 'ది స్పిరిట్ ఆఫ్ హోమ్ కమింగ్' దీపావళి ప్రచారం



న్యూఢిల్లీ : దీపావళి అనేది కలిసిమెలిసి మరియు గృహప్రవేశాన్ని ప్రతిబింబించే పండుగ. ఇళ్లు కేవలం దివ్వాంగుల ద్వారానే కాదు, కుటుంబాలు ఒకే గొడుకు కింద తిరిగి కలిసే చిరునవ్వుల ద్వారా వెలుగుతున్న సమయం ఇది.

ఈ భావోద్వేగ ప్రయాణంతో ముడిపడి, గ్లోబల్ స్మార్ట్ఫోన్ బ్రాండ్ వివోఎఫ్సిబి ఇండియా సహకారంతో రూపొందించిన 'ది స్పిరిట్ ఆఫ్ హోమ్కమింగ్' పేరుతో హృదయపూర్వక దీపావళి ప్రచారాన్ని ప్రారంభించింది. గత 10 సంవత్సరాలుగా, వివో ఏకతాటిపైకి తీసుకువస్తోంది, భారతదేశం అంతటా ప్రజలు తమ ప్రియమైన వారితో అత్యంత ముఖ్యమైన క్షణాల్లో కనెక్ట్ అయ్యేలా సాధికారత కల్పిస్తోంది. ఈ ప్రచారం గురించి వివో ఇండియా కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ గీతాజ్ చన్నాన మాట్లాడుతూ, "మేము భారతదేశంలో 10 సంవత్సరాల వివో జరుపుకుం టున్నందున, ఈ దీపావళి ప్రచారం మమ్మల్ని నిర్వచించే విడదీయరాని కనెక్షన్లకు నివాళి. మనల్ని వేర్వేరు దిశల్లోకి లాగుతున్న ప్రపంచంలో, నిజమైన ఆనందం అత్యంత ముఖ్యమైన వారితో పంచుకునే క్షణాల్లో ఉంటుంది. వివోలో, మా లక్ష్యం ఎల్లప్పుడూ దూరాలను అధిగమించడం మరియు జీవితంలోని అర్థవంతమైన క్షణాలను సంగ్రహించడానికి వినియోగదారులను శక్తివంతం చేయడం. మా వినూత్న కెమెరా సాంకేతికతతో, జీవితం ఎక్కడికి వెళ్లినా, కుటుంబాలు కలిసి ఉండే ఆనందాన్ని కాపాడుకోవడానికి మరియు మళ్లీ సందర్శించడానికి మేము వీలు కల్పిస్తాము.

ఎఫ్సిబి ఇండియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ మయూరేష్ దుభాషి మాట్లాడుతూ, "ప్రతి పండుగ సీజన్లో, భారతదేశం అంతటా ఉన్న ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఒకే ఒక ప్రశ్న - 'మీరు ఇంటికి ఎప్పుడు వస్తున్నారు?' మాటలు, ఫోన్ సంభాషణలో వాస్తవంగా అడిగారు. మరియు కొన్నిసార్లు, ఇది చిత్రాల రూపాన్ని తీసుకుంటుంది - తప్పిపోయిన ఫెయిరీ లైట్లు, మీరు తలుపు మీద ఉంచడంలో సహాయపడతారు, తప్పిపోయిన రంగోలి, మీరు వరండాను అలంకరించడంలో సహాయం చేస్తారు లేదా తప్పిపోయిన చిరునవ్వుతో, మీరు మరియు మీరు మాత్రమే తీసుకురాగలరు. ఈ దీపావళి పండుగ సీజన్లో లక్షలాది మందిని వారు ఉన్న చోటికి - వారు ఇష్టపడేవారికి తీసుకువచ్చే చిత్రాలను తీసిన పదేళ్లను జరుపుకుంటుంది.

## ఎంఎంటిసి-పామ్ప్ నుంచి 22కె గోల్డ్ ' ట్రీ ఆఫ్ లైఫ్' కాయిన్



న్యూఢిల్లీ : దేశంలోని ఏకైక లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ (ఎల్ బి ఎం ఏ ) గుడ్ డెలివరీ గోల్డ్ %ఙ% సిల్వర్ రిఫైనరీ, ఎంఎంటిసి-పామ్ప్ తన తాజా 22కె 'ట్రీ ఆఫ్ లైఫ్' గోల్డ్ కాయిన్ను విడుదల చేసింది. 'ట్రీ ఆఫ్ లైఫ్' నాణెం, గౌరవనీయమైన చిహ్నాలను అత్యుత్తమ స్విస్ పనితనంతో మిళితం చేసి, ప్రియమైన భారతీయ కస్టమర్లు మరియు పెట్టుబడిదారుల వివేచనాత్మక అభిరుచులకనుగుణంగా ఉంటుంది. ఈ నాణెం రూపకల్పన భారతీయ తత్వశాస్త్రం మరియు కళలో లోతుగా పాతుకుపోయిన చిహ్నాల నుండి ప్రేరణ పొందింది. ట్రీ ఆఫ్ లైఫ్, పవిత్రమైన చెట్లను గుర్తుకు తెస్తుంది, ఇది అన్ని జీవితాల పరస్పర అనుసంధానాన్ని సూచిస్తుంది. అనేక భారతీయ దేవతలు మరియు ఆచారాలకు కేంద్రమైన సూర్యుడు, దైవిక శక్తి మరియు శ్రేయస్సును సూచిస్తుంది.

916.7ం స్వచ్ఛతతో 22కె బంగారంతో రూపొందించబడిన ఈ 8 గ్రాముల నాణెం, ప్రకాశవంతమైన సూర్యునితో ముడిపడి ఉన్న పవిత్రమైన ట్రీ ఆఫ్ లైఫ్ యొక్క చిత్రించబడిన డిజైన్ను కలిగి ఉంది. భారతీయ సాంస్కృతిక విలువలతో లోతుగా ప్రతిధ్వనించే గుర్తుగా ఇది నిలవటం తో పాటుగా సంపద , కొనసాగింపు మరియు జీవితాన్ని నిలబెట్టే దైవిక శక్తిని సూచిస్తుంది.

22కె గోల్డ్ ట్రీ ఆఫ్ లైఫ్ కాయిన్ను విడుదల చేసిన సందర్భంగా ఎంఎంటిసి-పామ్ప్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ వికాస్ సింగ్ మాట్లాడుతూ, "భారతదేశంలోని మా గౌరవనీయమైన వినియోగదారుల కోసం ఈ ప్రత్యేక సృష్టిని పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ నాణెం, మహోన్నతమైన సాంస్కృతిక వారసత్వం మరియు ఈ ప్రాంతంలో బంగారం పట్ల వున్న లోతైన ప్రశంసలకు నివాళి. ప్రాచీన స్విస్ హస్తకళతో కూడిన సాంస్కృతిక వారసత్వం మిళితం చేసుకున్న ఈ బంగారు నాణెం ప్రతి సందర్భానికి తగినట్లుగా వుంటుంది. స్థానిక అభిరుచులు మరియు సంప్రదాయాలతో ప్రతిధ్వనించే ఉత్పత్తులను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. జీవితం యొక్క ఆశీర్వాదాలు మరియు సమృద్ధిని కలిగి ఉన్న కళాఖండమిది" అని అన్నారు

## తెలుగు రాష్ట్రాలలో యమహా ఎఫ్ జెడ్ సిరీస్పై ఆఫర్లు



భారతదేశంలో పండుగల ఉత్సాహభరితమైన సీజన్ ప్రారంభం కావడంతో, ఇండియా యమహా మోటార్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని తన వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది. పండుగ స్ఫూర్తికి అనుగుణంగా, యమహా నుండి ప్రత్యేకమైన డీల్లు దాని ప్రసిద్ధ 150సిసి ఎఫ్ జెడ్ మోడల్ శ్రేణి మరియు 125 సిసి ఎఫ్ఐ హైబ్రిడ్ స్కూటర్లపై ప్రయోజనాలను అందిస్తాయి,

యమహా యొక్క విభిన్న ఉత్పత్తుల పోర్ట్ఫోలియోలో వై ఎఫ్ జెడ్-ఆర్3 (321సిసి), ఎంటి-03 (321సిసి), వై ఎఫ్ జెడ్- ఆర్15ఎం (155 సిసి), వైఎఫ్ జెడ్-ఆర్ 15 వి4 (155 సిసి), వైఎఫ్ జెడ్-ఆర్15%ూ% వి 3 (155 సిసి), ఎంటి-15 వి2, (155సిసి), మరియు ఎఫ్ జెడ్- ఎస్ ఎఫ్ఐ వెర్ 4.0 (149సిసి ), ఎఫ్ జెడ్- ఎస్ ఎఫ్ఐ వెర్ 3.0 (149 సిసి), ఎఫ్ జెడ్- ఎస్ ఎఫ్ఐ (149 సిసి), మరియు ఎఫ్ జెడ్- ఎక్స్ (149 సిసి) వంటి ఎఫ్ జెడ్- సిరీస్ బైక్లు వంటి ప్రీమియం మోటార్సైకిళ్లు ఉన్నాయి.

అదనంగా, యమహా ఏరోక్స్ 155 వెర్షన్ ఎస్ (155 సిసి), ఏరోక్స్155 (155 సిసి), ఫస్కినో %ూ% 125 ఎఫ్ఐ హైబ్రిడ్ (125సిసి), ఫాస్కినో 125 %ఖీఱ% హైబ్రిడ్ (125 సిసి), రే జెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్ (125సిసి), మరియు స్ట్రీట్ ర్యాలీ 125 ఎఫ్ఐ హైబ్రిడ్ (125సిసి) వంటి స్కూటర్ల శ్రేణిని అందిస్తుంది.

## కెఎల్హెచ్ సాంస్కృతిక వైభవ ఫెస్ట్ లు




కెఎల్హెచ్ హైదరాబాద్ క్యాంపస్ తన అజీజ్ నగర్ క్యాంపస్లో అత్యంత ఆసక్తిగా ఎదురు చూసే వార్షిక టెక్నో-కల్చరల్ ఫెస్ట్ అవిన్య 2024 విజయవంతంగా ముగించింది. ప్రతిభ మరియు సృజనాత్మకత యొక్క శక్తివంతమైన ప్రదర్శన కోసం విద్యార్థులు, ఆవిష్కర్తలు మరియు కళాకారులను ఒకచోట చేర్చడంతో పాటుగా సాంకేతికత మరియు సంస్కృతిని కలిపే ఈ రెండు-రోజుల కార్యక్రమాన్ని వైభవంగా వేడుక జరుపుకుంది.ఐక్యు క్విజ్, డేటా ఆల్కెమీ, స్కావెంజర్ హంట్ మరియు చాట్టర్ బాట్ వంటి సాంకేతిక-కేంద్రీకృత పోటీలతో మొదటి రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి, పాల్గొనేవారికి ఉత్సాహ పూరితంగా మేధోపరమైన సవాళ్లను అందించాయి. ప్రాజెక్ట్ ఎక్స్పో, వినూత్న ఆవిష్కరణను ప్రదర్శించింది. ఏస్కోడర్ లో బిటెక్ విద్యార్థులు తమ అధునాతన కోడింగ్ సొల్యూషన్ లను ప్రదర్శించారు. శ్వేషిక్ రెడ్డి మరియు లక్కీ కుమార్లు సాఫ్ట్వేర్ విభాగంలో గెలుపొందారు. జి. సిద్ధార్థ మరియు రోహన్లచే ఫ్లాస్క్-ఆధారిత అప్లికేషన్ ఫర్ ఫేస్ రికగ్నిషన్ ఈ విభాగంలో రెండవ స్థానంలో నిలిచింది. హర్ష్వర్ధ్లో, లక్ష్మి, మేఘన మరియు నౌషీన్ల అటానమస్ సెల్ఫ్ డ్రైవింగ్ కారు అత్యున్నత బహుమతిని పొందగా, విద్యార్థులు జి. నందిని, కె. హర్షిత, ఎం. అమృత, కె. నాగరాణి మరియు ఎం. మనోగ్నల బృందం యాంటీ థెఫ్ట్ ఫ్లోరింగ్ సిస్టమ్ వాస్తవ-ప్రపంచ అనువర్తనాలు మరియు సాంకేతిక సృజనాత్మకత రెండింటినీ ప్రదర్శిస్తూ రెండవ స్థానాన్ని పొందింది.

రెండవ రోజు, నృత్యం, సంగీతం మరియు డీజే నైట్తో సాంస్కృతిక కార్నివాల్గా క్యాంపస్ మారింది, వేడుకలలో పాల్గొనేవారికి కళాత్మక వ్యక్తీకరణ వేదికగా ఇది నిలిచింది. ప్రముఖ నటులు షఫీ మరియు కిరణ్ అబ్బవరం, కల్లు కొంపౌండ్ సినిమా బృందంతో పాటు నటుడు గౌతమ్ మరియు మరికొందరు హాజరు కావడం వేడుకలకు సినిమా వైభవాన్ని తెచ్చిపెట్టింది. ఈ కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులలో ముఖ్య అతిథి మురళి బొమ్మినేని మరియు గౌరవ అతిథి, వియ్ హబ్ (తెలంగాణ ప్రభుత్వం యొక్క కార్యక్రమం)లో భాగస్వామి సంబంధాలు మరియు కమ్యూనికేషన్స్ హెడ్ శ్రీమతి శాంతల పాల్గొనటం తో పాటుగా హాజరైన వారందరికీ స్ఫూర్తినిచ్చారు.

## పాన్-డి -క్లోవమ్625 నాణ్యతపై ఆరోపణలు సరికాదు

ALKEM
Alkem Laboratories

హైదరాబాద్ : తమ సంస్థ నుంచి వచ్చేపాన్-డి మరియు క్లోవమ్ 625 ఔషధాల ప్రామాణిక నాణ్యత పై దురుద్దేశాలు ఆపాదిస్తూ అవి నాణ్యత లేనివంటూ ఇటీవల పలు మీడియా సంస్థలు- ఛానెల్లు చేసిన ఆరోపణలను ఆల్కెమ్ లాబొరేటరీస్ లిమిటెడ్ ఖండించింది. ఈ క్రమంలో ఓ ప్రకటన విడుదల చేస్తూ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అందించిన జాబితాను ఉటంకించింది. . సిడిఎస్సిఓ నమూనాలు కల్పితమని మరియు ఆల్కెమ్ తయారు చేసిన . రెండు ఉత్పత్తుల లేబులింగ్లో భౌతిక స్వరూపం, రంగు మరియు టెక్స్ట్ పరంగా అవి నకిలీలుగా గుర్తించినట్టు తెలిపింది. ఆల్కెమ్ తయారు చేసిన వాస్తవ బ్యాచ్లపై ఇదివరకే తమ సంస్థ సిడిఎస్సిఓ కి ప్రత్యుత్తరం ఇచ్చిందని సదరు వ్యత్యాసాలను గుర్తించాలని కోరిందని తెలిపింది. ఈ క్రమంలో సిడిఎస్ఓ పలు నమూనాలు సేకరించి, అవి నకిలీవని మరియు ఆల్కెమ్ ద్వారా ఉత్పత్తి చేయబడలేదని ధృవీకరించి నివేదికను ఇచ్చినట్టు వివరించింది.

అత్యధిక నాణ్యతా ప్రమాణాలతో ఆల్కెమ్ ఉత్పత్తులు రూపొందుతాయని , పాన్-డి మరియు క్లోవమ్ 625 రెండింటి ప్యాకేజింగ్లో ప్రత్యేక ఫీచర్లు మరియు క్యూఆర్ కోడ్లను పొందుపరిచామని తెలిపింది. ఈ ఔషధాల తయారీ విధానాలను అనుసరించడం పట్ల నిబద్ధతగా ఉందని తెలిపింది. నకిలీ డ్రగ్స్ సమస్యలను పరిష్కరించడానికి, ఆల్కెమ్ నకిలీల బారి నుంచి కస్టమర్లను రక్షించి అసలైన ఉత్పత్తులను సులభంగా కనుగోనేలా చేసేందుకు క్యూఆర్ కోడ్లు ఉపయోగపడుతుందని ఆల్కెమ్ లాబొరేటరీస్ వివరించింది0

## ఎలివ్ సెలూన్ ప్రారంభించిన అక్కినేని నాగార్జున



హైదరాబాద్ నగరంలో ఎలివ్ సెలూన్ ఏర్పాటైంది. ఈ బ్రాంచ్ను అక్కినేని నాగార్జున ముఖ్యఅతిధిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఎలివ్ సలోన్ హైదరాబాద్లోని లగ్జరీ బ్యూటీ ల్యాండ్ స్కేప్ను పునర్నిర్వచించటానికి హామీ ఇచ్చింది. అబాంట్-గార్డ్ సేవలను ప్రత్యేకమైన పాంపరింగ్ అనుభవాన్ని అందిస్తోంది. ఈ గ్లామరస్ లాంచ్ ఈవెంట్ కు నగరంలోని ప్రముఖులు, సాంఘిక వేత్తలు, వ్యాపార దిగ్గజాల హాజరయ్యారు.

ఎలిద్ సలోన్ సీ ఆదిత్య శర్మ మాట్లాడుతూ..తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈవెంట్లో నాగార్జున హాజరు ప్రాముఖ్యతను హైలైట్ చేశాడు. "నాగార్జున మా మొదటి సెలూని హైదరాబాద్లో ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఎలివ్ సలోన్ ప్రాతినిధ్యం వహిస్తున్న దానికి ఉన్నత ప్రమాణాన్ని సెట్ చేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా, నాగార్జున సెలూన్ గురించి మాట్లాడుతూ, అతను దుబాయ్ లో కనిపించే విలాసవంతమైన ప్రమాణాలతో పోల్చుతూ, ఇంటీరియర్స్, స్థలం మొత్తం వైటిని ఇష్టపడుతున్నానని పేర్కొన్నాడు. ప్రముఖ వ్యక్తి నుంచి ఈ అమోదం ఎలిస్ సలోన్ శ్రేష్ఠతకు సంబంధించిన నిబద్ధతను హైలైట్ చేస్తుంది.

KFINTECH
EXPERIENCE TRANSFORMATION

కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్

CIN: L72400TG2017PLC117649
రిజిస్టర్డ్ కార్యాలయం: సెలీనియం, టవర్ బీ, ప్లాట్ నంబర్-31 & 32, ఫైనాన్షియల్ జిల్లా, నానక్రామ్గూడ, సెరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణా - 500032, టెలీ. నంబర్ : + 91 40 7961 5565, వెబ్సైట్ : www.kfintech.com, ఈమెయిల్ : investorrelations@kfintech.com

**పోస్టల్ బ్యాలెట్ మరియు ఈ-వోటింగ్ సమాచారం యొక్క ప్రకటన**

కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కంపెనీ")సభ్యులకు ఇందుమూలంగా ఇవ్వబడిన నోటీసు ఏమనగా కంపెనీస్ (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు 2014 ("నియమాలు") యొక్క నియమాలు 20 మరియు 22తో చదవబడే కంపెనీస్ చట్టం, 2013 ("చట్టం") లో సెక్షన్స్ 108 మరియు 110 యొక్క ఏర్పాట్లకు అనుగుణంగా, మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (జాబితా బాధ్యతలు మరియు వెల్లడింపు ఆవశ్యకతలు) నిబంధనలు, 2015, ("ఎల్ఓడీఆర్ నిబంధనలు") లో నిబంధన 44, జనరల్ సర్క్యులర్ నంబర్ 09/2024వ తేదీ 19, సెప్టెంబర్ 2024కి మరియు ఇతర సర్క్యులర్స్కు చెందినది, కార్పొరేట్ వ్యవహారాల శాఖ ("ఎంసీఏ సర్క్యులర్స్")చే జారీ చేయబడింది మరియు చట్టంలో ఏవైనా ఇతర వర్తించే ఏర్పాట్లు ఉంటే తదనుగుణంగా, అక్కడ ఉన్న నియమాలు, సర్క్యులర్స్ మరియు నోటిఫికేషన్స్ (ఏవైనా చట్టబద్ధమైన సవరణ(లు) సహా), వర్గీకరణ(లు), ప్రత్యామ్నాయం(లు) లేదా పునః శాసనం(లు) చేయడం ద్వారా తాత్కాలికంగా అమలులో ఉన్నవి), పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసులో ఏర్పాటు చేసిన తీర్మానాలను ఎలక్ట్రానిక్స్ మార్గం ("ఈ-వోటింగ్") ద్వారా మాత్రమే వోటింగ్ చేయడం ద్వారా జారీ చేయడానికి కంపెనీ సభ్యులు పరిశీలించడం కోసం ప్రతిపాదించబడ్డాయి.

ఎంసీఏ సర్క్యులర్స్కు అనుగుణంగా, ఈ-వోటింగ్కు సంబంధించిన ఆదేశాలతో పాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు శుక్రవారం, అక్టోబర్ 04, 2024 నాటికి (అనగా కటాఫ్ తేదీ) డిపాజిటోరీస్ నిర్వహించిన సభ్యులు యొక్క రిజిస్టర్/లబ్దిదారి యజమానుల జాబితాలో కనిపించిన సభ్యుల పేర్లకు మరియు రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్ఫర్ఏజెంట్ ("ఆర్టీఏ") / డిపాజిటరి పార్టిసిపెంట్స్ ("డీపీలు")తో నమోదైన ఈమెయిల్ అడ్రస్లకు మాత్రమే ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపించబడింది. మంగళవారం, అక్టోబర్ 08, 2024 నాటికి ఈమెయిల్ ద్వారా సమాచారం పంపించడం పూర్తయ్యింది.

నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("ఎన్ఎస్డీఎల్") వారి వెబ్సైట్ www.evoting.nsdl.com పై షేర్హోల్డర్ రిలేషన్స్ సెక్షన్ క్రింద కంపెనీ వెబ్సైట్ www.kfintech.comపై మరియు కంపెనీ లేదా ఈక్విటీ షేర్స్ జాబితా ఉన్న స్టాక్ ఎక్స్ఛేంజెస్ వెబ్సైట్ అనగా బీఎస్ఈ లిమిటెడ్ ("బీఎస్ఈ") వారి వెబ్సైట్ www.bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("ఎన్ఎస్ఈ") వారి వెబ్సైట్ www.nseindia.com పై పోస్టల్ బ్యాలెట్ నోటీసు లభిస్తుంది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా లావాదేవీ చేయవలసిన వ్యాపార అంశాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ పోస్టల్ బ్యాలెట్ నోటీసులో నోట్ నంబర్ 6లో కేటాయించబడిన తనిఖీ ప్రక్రియ ప్రకారం తనిఖీ చేయబడటానికి అందుబాటులో ఉంటాయి.

పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసు భౌతిక కాపీస్ లేదా పోస్టల్ బ్యాలెట్ పత్రాలు కంపెనీ సభ్యులకు పంపిణీ చేయబడవని మరియు భౌతిక బ్యాలెట్ పత్రాలు స్వీకరించబడవని సభ్యులు గమనించాలి.

**దూరం నుండి ఈ-వోటింగ్ చేయడానికి ఆదేశాలు**

చట్టంలో సెక్షన్స్ 108 మరియు 110 ప్రకారం దాని క్రింద రూపొందించబడిన సంబంధిత నియమాలు మరియు ఎల్ఓడీఆర్ నిబంధనలలోని 44వ నిబంధనతో చదవబడుతుంది, పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసులో ఏర్పాటు చేసిన తీర్మానాలు పై తమ వోటు చేసే హక్కును వినియోగించడానికి కంపెనీ ఈ-వోటింగ్ సదుపాయాన్ని కేవలం తమ సభ్యులకు మాత్రమే కేటాయిస్తుంది. ఎలక్ట్రానిక్ వోటింగ్ సదుపాయం కేటాయించడానికి కంపెనీ ఎన్ఎస్డీఎల్ను ఏజెన్సీగా నియామకం చేసింది.

**సభ్యులు అందరూ దయచేసి ఈ క్రింది అంశాలు గమనించాలి:**

i. **శుక్రవారం, అక్టోబర్ 04, 2024**న కటాఫ్ తేదీగా, సభ్యుల రిజిస్టర్లో/లబ్దిదారు యజమానుల జాబితాలో పేర్లు నమోదైన సభ్యులకు మాత్రమే రిమోట్ ఈ-వోటింగ్చేసే సదుపాయానికి అర్హులు. సభ్యుల వోటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ పెట్టుబడిలో తమ వాటాకు తగినట్లుగా ఉంటుంది. కటాఫ్ తేదీ నాటికి సభ్యునిగా లేని ఏ వ్యక్తియైనా ఈ నోటీసును కేవలం సమాచార లక్ష్యం కోసం మాత్రమే పరిగణన చేయాలి. ఒక సభ్యుడు పోస్టల్ బ్యాలెట్లో ప్రాక్సీ ద్వారా తన వోటును వినియోగించలేడు.

ii. రిమోట్ ఈ-వోటింగ్ సమయం **ఉదయం 9:00 గంటలు (భారత కాలమానం)** నుండి **బుధవారం, అక్టోబర్ 09, 2024** నాడు ఆరంభమవుతుంది మరియు **సాయంత్రం 5:00 గంటలకు (భారత కాలమానం)**, గురువారం, **నవంబర్ 07, 2024**నాడు ముగుస్తుంది. రిమోట్ ఈ-వోటింగ్ సమయం ముగిసినప్పుడు రిమోట్ ఈ-వోటింగ్ మాడ్యూల్ను ఎన్ఎస్డీఎల్ ముగిస్తుంది.

iii. తీర్మానం పై సభ్యుడు ఒకసారి తన వోటు వేసిన తరువాత, సభ్యుడు తదుపరి దానిని సవరించటానికి లేదా మళ్లీ వోటు వేయడానికి అనుమతించబడడు.

iv. డీమెటీరియలైజ్డ్ (డీమ్యాట్) విధానంలో మరియు భౌతిక విధానంలో షేర్స్ కలిగిన సభ్యులు కోసం మరియు తమ ఈ-మెయిల్ ఐడీలు రిజిస్టర్ చేయని సభ్యుల కోసం కూడా రిమోట్ ఈ-వోటింగ్ విధానం గురించి పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసులో ఇవ్వబడింది.

**ఈ-మెయిల్ అడ్రస్ రిజిస్టర్ చేయడానికి /నవీకరించడానికి ప్రక్రియ**

i. భౌతిక రూపంలో షేర్స్ కలిగిన సభ్యులు మరియు కంపెనీతో తమ ఈ-మెయిల్ ఐడీలు నవీకరించని సభ్యులు ఫార్మ్ ఐఎస్ఆర్-1లో తగిన విధంగా భర్తీ చేయబడిన భౌతిక కాపీని ఆర్టీఏ బిగ్షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్కు నంబర్ఎస్ 6-2, 6వ అంతస్థు, పినకల్ బిజినెస్ పార్క్, అచూరా సెంటర్ ప్రక్కన, మహాకాళి కేవ్స్ రోడ్, అంథేరి ఈస్ట్, ముంబయి 400093కి పంపించడం ద్వారా లేదా investor@bigshareonline.com పై తమ ఈ-మెయిల్ ఐడీలను పంపించడం ద్వారా తమ ఈ-మెయిల్ ఐడీలను నవీకరించవలసిందిగా /రిజిస్టర్ చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.

ii. డీమెటీరియలైజ్డ్(డీమ్యాట్) విధానంలో షేర్స్ కలిగిన సభ్యులు సంబంధిత డీపీలతో తమ ఈ-మెయిల్ ఐడీలను రిజిస్టర్చేయవలసిందిగా /నవీకరించవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. ఈ-మెయిల్ ఐడీలను నమోదు చేయడంలో ఏవైనా సందేహాలు/సమస్యలు ఉంటే, సభ్యులు investorrelations@kfintech.comకి రాయవచ్చు.

**సాంకేతిక సహాయం అవసరమైన సభ్యులు**

i. సభ్యుల కోసం www.evoting.nsdl.com యొక్క డౌన్లోడ్ సెక్షన్లో లభించే ఫ్రీక్వెంట్లీ ఆస్క్డ్ క్వశ్చన్స్ (ఎఫ్ఏక్యూలు) మరియు ఈ-వోటింగ్యూజర్ మేన్యువల్ను చూడవచ్చు; లేదా

ii. 022-48867000 పైకాల్ చేయవచ్చు; లేదా

iii. శ్రీమతి. ప్రజక్తా పాలే, ఆఫీసర్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్, 4వ అంతస్థు, ఏ వింగ్, ట్రేడ్ వరల్డ్, కమల మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013, భారతదేశం ఎన్ఎస్డీఎల్ను evoting@nsdl.co.inపై సంప్రదించండి.

**పోస్టల్ బ్యాలెట్ ఫలితం**

i. న్యాయబద్ధమైన, నిజాయితీ విధానంలో ఈ-వోటింగ్ ప్రక్రియ ద్వారా పోస్టల్ బ్యాలెట్ను నిర్వహించడానికి కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ కంపెనీ సెక్రటరీ ప్రాక్టీస్ చేస్తున్న శ్రీ. ఎస్.ఎన్. విశ్వనాథన్ (ఏసీఎస్: 61955, సీఓపీ నంబర్ 24335), లేదా శ్రీమతి మాలతీ కుమార్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ (ఏసీఎస్: 15508, సీఓపీ నంబర్ 10980), అతడ్ని సంప్రదించడంలో విఫలమైతే, కంపెనీ సెక్రటరీ ప్రాక్టీస్ చేస్తున్న ఎం/ఎస్, ఎస్.ఎన్. అనంతసుబ్రమణియన్ & కో., కంపెనీ సెక్రటరీస్ యొక్క భాగస్వాములను, స్క్రూటినైజర్గా నియామకం చేసింది.

ii. స్క్రూటినైజర్నివేదికతో పాటు రిమోట్ ఈ-వోటింగ్ ఫలితాలు ఛైర్పర్సన్ లేదా అధికారం గల అలాంటి వ్యక్తిచే, సోమవారం, నవంబర్ 11వ తేదీ, 2024 నాడు లేదా అంతకు ముందు ప్రకటించబడతాయి. ఇవి కంపెనీ వారి వెబ్సైట్ www.kfintech.com పై, మరియు ఎన్ఎస్డీఎల్ వెబ్సైట్ www.evoting.nsdl.com పై ప్రదర్శించబడతాయి మరియు బీఎస్ఈ వెబ్సైట్ www.bseindia.com పై మరియు ఎన్ఎస్ఈ వెబ్సైట్ www.nseindia.com పై కూడా ఉంచబడతాయి. కంపెనీ పోస్టల్ బ్యాలెట్ ఫలితాలను తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో కూడా ప్రదర్శిస్తుంది.

కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ కోసం
సంతకం/-
**అల్పన కుందు**
కంపెనీ కార్యదర్శి మరియు
కాంప్లియెన్స్ అధికారి

తేదీ: అక్టోబర్ 08, 2024
ప్రదేశం: ముంబయి



# హర్యానాలో 'పట్టు' పట్టిన వినేశ్ ఫొగాట్

● 6015 ఓట్లతో అనూహ్య గెలుపు
● విజయంపై మొదటిసారి స్పందించిన వినేష్
● ప్రజలు నాకిచ్చిన ప్రేమను ఎప్పటికీ నిలబెట్టుకుంటా- వినేష్

చండీగఢ్ : కుస్తీ యోధురాలు, కాంగ్రెస్ నాయకురాలు వినేశ్ ఫొగాట్ హరియాణా ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. పారిస్ ఒలింపిక్స్ వేదికగా తృటిలో పతకాన్ని చేజార్చుకున్న ఆమె.. ఎన్నికల సమరంలో మాత్రం ఓటమిని దరి చేరనివ్వలేదు. ఈ స్థానంలో బరిలో నిలిచిన భాజపా అభ్యర్థి యోగేశ్ కుమార్, ఆప్ అభ్యర్థి కవితా రాణి ఆమె చేతిలో పరాజయం పాలయ్యారు. గెలుపు అనంతరం వినేశ్ మీడియాతో మాట్లాడారు. "ప్రజల ప్రేమ ఫలితాల్లో కనిపించింది. ఇది ప్రజల పోరాటం. అందులో వారు గెలిచారు. నేను వారి ప్రతినిధిని మాత్రమే. రాబోయే ఐదేళ్లపాటు ప్రజల అంచనాలు అందుకోవడానికి కృషి చేస్తా. ఈ దేశం నాకు ఇచ్చిన ప్రేమ, నమ్మకాన్ని నిలబెట్టుకుంటా" అని తెలిపారు. వినేశ్ విజయంపై రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ పోస్టు పెట్టారు. "విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు. ఇది జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు. అలాగే ఏదో మూడు నాలుగు స్థానాలు, పార్టీల మధ్య పోరు అసలే కాదు. ఈ పోరు బలమైన అణచివేత శక్తుల మధ్య జరిగింది. అందులో వినేశ్ గెలిచింది" అని ఆమె ఫొటోను షేర్ చేశారు. తన సమీప భాజపా ప్రత్యర్థిపై ఆరువేల ఓట్ల తేడాతో ఆమె గెలుపొందారు. అక్టోబర్ 5న హరియాణాలో ఎన్నికలు జరగ్గా.. ఈ రోజు ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ రాష్ట్రంలో భాజపా మూడోసారి అధికారాన్ని చేపట్టే దిశగా పయనిస్తోంది. తొలుత కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించినా.. తర్వాత కమలం దాటికి నిలవలేక రెండో స్థానానికి పరిమితమైంది.



# హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

## సీఎం నాయబ్‌సింగ్‌ను అభినందించిన ప్రధాని మోడీ

చండీగఢ్: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. తిరుగులేని మెజారిటీతో ముచ్చటగా మూడోసారి అధికారం కైవసం చేసుకుంది. ఎన్నికల ఫలితాల్లో మ్యాజిక్ ఫిగర్ దాటిన వెంటనే ప్రధాని మోడీ ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆ వెంటనే పార్టీ నేతలు తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ సారి కూడా నాయబ్ సింగ్ సైనీనే హర్యానా సీఎంగా కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. 2024 పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో మొదటి సారి జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశవ్యాప్తంగా ఆసక్తి కలిగించాయి. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ బీజేపీకి వ్యతిరేకంగా వచ్చినప్పటికి ఓట్ల లెక్కింపుతో హర్యానా రాష్ట్ర ప్రజల నిర్ణయం బహిర్గతమైంది. ఎవరూ ఊహించని విధంగా హర్యానలో బీజేపీ 50 కంటె ఎక్కువ స్థానాల్లో లీడ్‌లో కొనసాగుతుంది. ఇందులో ఇప్పటికే 38 స్థానాల్లో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో గతంలో కంటే ఈ సారి బీజేపీ మరో 11 స్థానాలు ఎక్కువ దక్కించుకుంది. ఈ విజయంపై ప్రధాని మోడీ స్పందించారు. హర్యానాలో 50 కంటే ఎక్కువ స్థానాలు సాధిస్తున్నందుకు పార్టీ కార్యకర్తలకు మోడీ అభినందనలు తెలిపారు. మరోపక్క జమ్మూ కాశ్మీర్ లో కూడా బీజేపీ ఎవరు ఊహించని విధంగా పుంజుకుంది. టీడీపీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లగా.. బీజేపీ గత ఎన్నికల్లో సాధించిన 25 సీట్ల కంటే ప్రస్తుతం.. మరో నాలుగు కలుపుకుని మొత్తం 29 స్థానాల్లో ముందంజ వేసింది. సీఎం నాయబ్ సింగ్ నేతృత్వంలో హర్యానాలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ సిద్ధమైంది. రాష్ట్రంలో విజయం సాధించినందుకు ప్రధాని మోడీ.. నాయబ్‌కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌కు సైనీ అత్యంత సన్నిహితుడు. ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1996లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో పలు పదవులు చేపట్టారు. 2014లో నారాయణ్‌గఢ్ నుంచి ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబరులో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అనంతరం సీఎంగా పగ్గాలు స్వీకరించారు.

# కాంగ్రెస్ కొంప ముంచిన 'జిలేబీ' వ్యూహం

● కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్యలో ఓ జిలేబీ ● జాట్‌ల ప్రసన్నం కోసం రాహుల్ గాంధీ జిలేబీ పాచిక ● హస్తం పార్టీకి కౌంటర్‌గా జిలేబీలను పంచుతున్న బీజేపీ
● సోషల్ మీడియాలో 'జిలేబీ' స్టోరీ వైరల్



చండీగఢ్: ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు చేస్తూ.. హరియాణా ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించగా కాంగ్రెస్ భంగపడింది. ఈ ఎన్నికల్లో ఎక్కువగా వినిపించిన పదాలు జాట్స్, జిలేబీలు. ఆ రెండు తమను రక్షిస్తాయని ఆశపడిన కాంగ్రెస్ భంగపడింది. ఇప్పుడు హస్తం పార్టీకి కౌంటర్‌గా బీజేపీ జిలేబీలను పంచుకుంటోంది..!

**అసలు ఈ జిలేబీ స్టోరీ ఏంటంటే..?**

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'జిలేబీ' ప్రస్తావన తెచ్చారు. గొహనా ప్రాంతంలో మాట్లాడుతూ.. మాథు రామ్ హల్వాయి నుంచి తెచ్చిన ఆ స్వీట్ల బాక్స్‌ను పట్టుకొని వీటిని దేశవ్యాప్తంగా విక్రయించాలని, ఎగుమతి చేయాలంటూ ప్రసంగించారు. దానివల్ల ఉపాధి పెరుగుతుందని అన్నారు. 20వేల నుంచి 50వేల మందికి ఉపాధి దొరకొచ్చన్నారు. మాథురామ్ వంటి వ్యాపారవేత్తలు.. కేంద్రం తీసుకువచ్చిన డిమానిటైజేషన్, జీఎస్టీ వల్ల ఇబ్బందిపడ్డారని వ్యాఖ్యానించారు. దానిపై అప్పట్లో భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ కౌంటర్ ఇస్తూ.. "నాకు గొహనా జిలేబీ అంటే ఇష్టం. వాటి ఫ్యాక్టరీ అమెరికాలో పెట్టాలని రాహుల్ అంటున్నారు. అసలు వాటిని ఎలా తయారు చేస్తారు..?ఎలా అమ్ముతారు..? అనేవి ఆయన అర్థం చేసుకోవాలి. ఆయన ప్రసంగాలు రాసేవారు ఆయనకు ఆ విషయాన్ని చెప్పాలి" అని విమర్శించారు. ఇక సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా ప్రధాని మోదీ వీటి గురించి మాట్లాడారు. ఇండియా కూటమిలోని పార్టీలను విమర్శిస్తూ.. " ఆ కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు వస్తారు. ప్రధాని పదవి ఏమైనా మాథురామ్ జిలేబీనా పంచుకోవడానికి..?" అని ప్రశ్నించారు. ఇక ఈ రోజు కౌంటింగ్ ప్రారంభమైన తొలిగంటల్లో కాంగ్రెస్ ఆధిక్యంలో కనిపించింది. దాంతో పూర్తి ఫలితాలు వచ్చేవరకు ఆగకుండా కాంగ్రెస్ శ్రేణులు జిలేబీలు పంచుకున్నాయి. కానీ తర్వాత భాజపా పుంజుకుంది. అధికారాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మెజార్టీ మార్క్‌ను దాటింది. ఇప్పుడు వారు కూడా కాంగ్రెస్‌కు కౌంటర్‌గా జిలేబీలు ఆర్డర్ చేశారట. ఇదిలాఉంటే.. గొహన ప్రాంతంలో 1958లో మాథురామ్ ఈ జిలేబీలను విక్రయించడం మొదలుపెట్టారు. ఇప్పుడు ఈ వ్యాపారాన్ని ఆయన మనవళ్లు చూసుకుంటున్నారు. వీటిని ఆ రాష్ట్ర ప్రజలు ఎంతగానో ఇష్టపడతారు.

# కశ్మీర్‌లో ప్రజాస్వామ్యానికి పట్టం




● ఒకప్పుడు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చిన ప్రజలే..
● తాజా ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల ముందు బారులు తీరిన వైనం
● ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తీరు మార్పునకు సంకేతం

శ్రీనగర్: ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలతో సతమతమయ్యే జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్యం వెల్లివిరుస్తోంది. తరచూ బంద్‌లు, తుపాకీ చప్పుళ్లతో మార్మోగే కశ్మీర్ లోయ మార్పునకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒకప్పుడు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చిన ప్రజలే.. తాజా ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల ముందు బారులు తీరడం, ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తీరు మార్పునకు సంకేతంగా కనిపిస్తోంది. కశ్మీరీ ఓటర్లు నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికే పట్టం కట్టారు.

**సంచలన నిర్ణయమే అయినప్పటికీ..**

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దీని నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ జమ్మూ కశ్మీర్ అభివృద్ధి నినాదమే తమ అజెండా అని కాషాయ పార్టీ ముందుకెళ్లింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సమర్థించింది. ఇది రాజ్యాంగబద్ధమేనని, జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడమూ చెల్లుబాటవుతుందని స్పష్టంచేసింది. అయితే, సాధ్యమైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని, సెప్టెంబరు 30 కల్లా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఎన్నికలను ఈసీ ప్రశాంతంగా నిర్వహించింది.

**370 రద్దు చుట్టే రాజకీయం..**

ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చుట్టే రాజకీయం కొనసాగింది. అక్కడి ప్రధాన రాజకీయ పక్షాలన్నీ ఈ ఎన్నికలను రెఫరెండంగా భావించాయి. తాము అధికారంలోకి వస్తే 370ని పునరుద్ధరణకు అసెంబ్లీలో తీర్మానం చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రకటిస్తూ వచ్చింది. అయితే మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ మాత్రం ఈ విషయంలో ఎన్సీ వాదనకు దూరంగా ఉంది. ఇక రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన పీడీపీ గళం ఈసారి పూర్తిగా మూగబోయింది. భాజపా మాత్రం త్వరలోనే రాష్ట్ర హోదా కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. తాజా తీర్పుతో కేంద్రంపై జమ్మూకశ్మీర్ ప్రజలు తమ వ్యతిరేకతను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

**శాంతి భద్రతల్లో మార్పు..**

ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నాలు చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ పలు కీలక నిర్ణయాలతో ముందుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా భారత సైన్యం అనేక ఆపరేషన్లను చేపట్టింది. అంతేకాకుండా అక్కడ ఎన్నికలను బహిష్కరిస్తామని చెప్పే జమాతే ఇస్లాం వంటి వేర్పాటువాద సంస్థలు కూడా తమ గళాన్ని మార్చినట్లు కనిపిస్తోంది. తమకు తుపాకులు, రాళ్లలో విశ్వాసం లేదని భావించిన స్థానికులు ప్రజాస్వామ్యం వైపే మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. కుల్గామ్, సోపోర్, షోపియాన్, శ్రీనగర్ వంటి ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఇందుకు నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**కశ్మీర్‌లో అలా.. జమ్మూలో ఇలా..**

కశ్మీర్‌లో ముస్లిం జనాభా ఎక్కువ కాగా.. జమ్మూలో హిందువుల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. అయితే, 2014లో జమ్మూ కశ్మీర్‌లో చివరిసారి ఎన్నికలు జరగ్గా అప్పుడు 87 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఇటీవల చేపట్టిన నియోజకవర్గాల పునర్‌వ్యవస్థీకరణతో జమ్మూ ప్రాంతంలోని శాసనసభ స్థానాల సంఖ్య 37 నుంచి 43కి పెరిగింది. కశ్మీర్ ప్రాంత నియోజకవర్గాల సంఖ్య ఒకటి మాత్రమే పెరిగి 47కు చేరింది. తాజా ఎన్నికల్లో జమ్మూలో చతికిలపడిన కాంగ్రెస్.. కశ్మీర్‌లో మెరుగైన ఫలితాలు సాధించింది. జమ్మూ రీజియన్‌లో 29 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ కేవలం ఒక్క చోట మాత్రమే కాంగ్రెస్ గెలుపొందింది. అటు భాజపా మాత్రం జమ్మూలో తన పట్టు కొనసాగించింది. మొత్తంగా మెజార్టీ మార్కును సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.

**కశ్మీర్ కొత్త సీఎం ఒమర్ అబ్దుల్లా**

కశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది ఆసక్తికరంగా మారిన నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లా నే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతారని ప్రకటించారు. "పదేళ్ల తర్వాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. ఆగస్టు 5 నాటి నిర్ణయాన్ని (2019లో ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ) తాము అంగీకరించడం లేదని స్పష్టంగా చెప్పారు. ఒమర్ అబ్దుల్లానే తదుపరి ముఖ్యమంత్రిగా ఉంటారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది" అని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు.

**ఖాతా తెరచిన ఆప్:**

జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎట్టకేలకు ఖాతా తెరిచింది. తొలి విజయం నమోదు చేసింది. దోడా అసెంబ్లీ స్థానంలో ఆప్ అభ్యర్థి మెహ్రాజ్ మాలిక్ విజయం సాధించారు. సమీప బీజేపీ అభ్యర్థి గజయ్ సింగ్ రాణాపై




4,538 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ గెలుపుతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. రెండు స్థానాల్లోనూ గెలిచిన ఒమర్ అబ్దుల్లా.. ఆ సెగ్మెంట్‌లో భారీ మెజారిటీ

**రెండు స్థానాల్లోనూ గెలిచిన ఒమర్ అబ్దుల్లా:**

జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో బుద్గాం, గందర్ బల్ స్థానాల నుంచి పోటీ చేసిన మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ) ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా రెండు చోట్ల విజయం సాధించారు. గందర్ బల్‌లో పీడీపీ అభ్యర్థి బషీర్ అహ్మద్ పై 10574 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బుద్గాంలోనూ పీడీపీ అభ్యర్థి ముందజీర్ మెహ్దీపై 18485 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. రెండు చోట్ల విజయం సాధించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..'గత ఐదేళుగా ఎన్సీని నాశనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కశ్మీర్‌లో అనేక పార్టీలు ఏర్పడ్డాయి. వాటన్నింటి ఏకైక లక్ష్యం ఎన్సీని నాశనం చేయడమే. కానీ ఎన్సీని అణచివేయాలని ప్రయత్నించిన వారే అడ్రస్ లేకుండా పోయారు' అని తెలిపారు. ఈ తీర్పు పార్టీ బాధ్యతలను మరింత పెంచిందని తెలిపారు.

**జమ్మూకశ్మీర్‌లో పార్టీల వారీగా గెలుచుకున్న సీట్లు..**

నేషనల్ కాన్ఫరెన్స్ - 42, బీజేపీ - 29 కాంగ్రెస్ - 06
పీడీపీ - 03. సీపీఎం - 01. ఆప్ - 01. జేపీసీ - 01
స్వతంత్రులు - 07 మొత్తం స్థానాలు: 90

# ఆర్థిక ఇబ్బందిపై మోడీతో చర్చించా


● వైసీపీ హయాంలో ఏపీని దివాళా తీయించారు ● చెత్తపై కూడా పన్ను వేసిన ఘనత వైసీపీదే ● గత ప్రభుత్వం చెత్తను గాలికి వదిలేసింది ● 2.50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయింది ● పోలవరం పనులపైనా చర్చించా




ఢిల్లీ: రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వచ్చిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ హామీలు రాబట్టుకున్నారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో దివాళా అంచుకు చేరిన రాష్ట్రాన్ని ఆర్థిక.. పరిస్థితి.. ఇబ్బందుల గురించి ప్రధాని మోడీకి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిం చారు. సంక్షేమ పథకాల పేరుతో.. సంపద సృష్టిని పట్టించుకోకుండా.. ఆడంబరాలు.. ఆర్భాటాలతో.. ఖజానాకు తూట్లు పొడిచారని చంద్రబాబు మోడీకి తెలియజేశారు. రోడ్ల మర మ్మత్తులనే కాదు.. చివరకు రోడ్లపై చెత్తను శుభ్రం శుభ్రం చేయడంలో కూడా వైసీపీ ప్రభుత్వం పైసా విదల్చకుండా గాలికొదిలేయడంతో.. రాష్ట్ర వ్యాప్తంగా 2.50లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు. చెత్తను శుభ్రం చేయడానికే ఏడాది పట్టేటట్లు ఉందని అధికారులు అంచనా వేయించగా..సరిహద్దుల్లో సైన్యంలా శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టానని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా.. రివర్స్ టెండర్ల పేరుతో.. కాంట్రాక్టర్లను వేధించి.. బెదిరించి.. పనులు సజావుగా కొనసాగించకపోవడం వల్ల భారీ నష్టం చేకూరిందన్నారు. అందుకే రివైజ్డ్ టెండర్లతో ప్రాజెక్టును త్వరతిగతిన పూర్తి చేయాలని సంకల్పించానని చంద్రబాబు తెలిపారు. అలాగే విశాఖరైల్వే జోన్ పై మంత్రి అశ్వని వైష్ణవ్ తో సమావేశమై చర్చించారు. కోల్ కతా -చెన్నై రైల్వే లైన్ తోపాటు.. అమరావతి నుంచి విజయవాడకు రైల్వే లైన్ కోరారుఎ. అలాగే నరసాపురం -మచిలీపట్నం, రేపల్లె కొత్త రైల్వే లైన్ గురించి ప్రతిపాదనలు పంపారు. బెంగళూరు నుంచి కుప్పం వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలని ప్రతిపాదించారు. ఏపీలో బీపీసీఎల్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం దీన్ని.. ప్రైవేటీకరణ కాకుండా చూస్తున్నామని.. అలాగే 2027లోగా బుల్లెట్ రైళ్లు అందుబాటులోకి వచ్చేలా తీసుకోవాల్సిన చర్యల గురించి రైల్వే మంత్రితో చర్చించారు. తెలుగు రాష్ట్రాలను అనుసంధానించేలా హైదరాబాద్ - వైజాగ్ బుల్లెట్ రైలు నడపాలని చంద్రబాబు కోరారు.

**రాజధాని అమరావతిపై ఫోకస్ :** రెండో రోజు ఢిల్లీ పర్యటనలో అమరావతి నిధులపై దృష్టి పెట్టారు. ప్రపంచబ్యాంక్ లోన్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఆ లోన్ నిధులు వచ్చే లోపు అడ్వాన్సుగా కేంద్రం నిధులు మంజూరు చేసేలా కేంద్ర మమంత్రులతో చర్చించారు. అమరావతికి రోడ్డు, రైలు కనెక్టివిటీ పై కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ, అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, అమరావతి-రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ ఉండేలా చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలోని పలు ఇతర జాతీయ రహదారుల గురించి కేంద్ర మంత్రి సానుకూలంగా దించినట్లు సమాచారం. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు సవరించిన వ్యయ అంచనాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేసినట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

# కమలం పార్టీలో ఫుల్ జోష్




● అంచనాలకు మించి రాణించిన కాషాయ దళం ● పార్లమెంట్ ఎన్నికల షాక్ నుంచి కోలుకున్న కమల శ్రేణులు ● మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో పోరాడేందుకు నైతిక స్థైర్యం ● హర్యానా గెలుపుతో బీజేపీ ఖాతాలోకి 13వ రాష్ట్రం ● మోడీ-షా ద్వయాన్ని ఎదుర్కోవడం సులువుకాదని చాటిన ఎన్నికలు

ఢిల్లీ: హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు బీజేపీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. రానున్న మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల్లో పోరాడేందుకు ఆ పార్టీ శ్రేణుల్లో నైతిక స్థైర్యాన్ని పుంజుకొనేలా చేశాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రౌండ్లు ముగిసేకొద్దీ బీజేపీకి ఊరట లభించింది. ఈసారి పోలింగ్ జరిగిన రెండు రాష్ట్రాల్లో కాషాయ దళం అంచనాలకు మించి రాణించింది. దీంతో ఓ రకంగా ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిలిన షాక్ నుంచి కోలుకొన్నట్లైంది. ముఖ్యంగా హిందీ హార్ట్ ల్యాండ్‌కు తాళంగా భావించే హరియాణాలో పట్టు నిలుపుకోవడం కమలం పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చింది. ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో ఉండటంతో.. తాజాగా హర్యానాను కోల్పోతే ఆ ప్రభావం మిగిలిన వాటిపై పడుతుందని ప్రతిపక్షాలు ఆశలు పెట్టుకొన్నాయి. కానీ, ఈ విజయంతో బీజేపీ ఖాతాలోకి 13వ రాష్ట్రం చేరినట్లైంది. హర్యానా విజయంతో 2029 ఎన్నికలకు సన్నాహాలను ఉత్సాహంగా ప్రారంభించాలన్న ప్రత్యర్థుల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. మోడీ-షా ద్వయాన్ని ఓడించడం అంత తేలిక కాదనే సంకేతాలను పంపింది. హర్యానా చేజారితే.. మిత్రపక్షాల సాయంతో కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న ఎన్‌డీఏ కూటమిపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశముంది. ఎల్‌జేపీ, జనతాదళ్ యూ వంటి పార్టీలు సమీప భవిష్యత్తులో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కూటమిపై ఒత్తిడి పెంచే ప్రమాదం నుంచి బీజేపీ బయటపడినట్లైంది.

**కశ్మీర్‌లో అధికారం దక్కకపోయినా.. పుంజుకొన్న కమలం**

మరోవైపు జమ్మూకశ్మీర్‌లోనూ ఆ పార్టీ బలమైన శక్తిగానే ఆవిర్భవించింది. గతంలో 25 సీట్లకే పరిమితమైన భాజపా ఈ సారి 29 స్థానాలను తన ఖాతాలో వేసుకొంది. నేషనల్ కాన్ఫరెన్స్ తర్వాత అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఓటింగ్ పరంగా చూస్తే అతిపెద్ద పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ కంటే దీనికే అధిక శాతం ఎక్కువ ఉండటం విశేషం. భవిష్యత్తులో పొత్తులు కుదిరితే మాత్రం అధికారం అందుకోవడం తమకు ఏమాత్రం కష్టం కాదని సంకేతాలు ఇస్తోంది. ఇప్పటికే గవర్నర్ నియమించే ఐదుగురు సభ్యుల మద్దతు కమలం పార్టీకి దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో పొత్తులు లేకపోయినా.. భవిష్యత్తులో జమ్మూ ప్రాంతంలో విస్తరించాలని భావించే పార్టీలు కచ్చితంగా భాజపాతో జట్టుకట్టే అవకాశం ఉంటుంది. నియోజకవర్గాల పునర్విభజనలో జమ్మూ ప్రాంతానికి ప్రాధాన్యం పెంచడం కమలం పార్టీకి కలిసొచ్చిన అంశం. దీనికి తోడు ఎల్జీ పాలనలో వేర్పాటు వాదులను బలంగా అణచివేయడంతో కశ్మీర్‌తో పోలిస్తే.. ప్రశాంతంగా ఉండే జమ్మూలో బీజేపీ ఇమేజ్ బలపడింది. దీంతో కశ్మీర్ కేంద్రంగా పనిచేసే పీడీపీ, ఎన్సీ వంటి పార్టీలు జమ్మూకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి నెలకొంది. భవిష్యత్తులో కశ్మీర్‌లో పగ్గాలు చేపట్టే పార్టీ ఏకపక్షంగా వేర్పాటు వాదాన్ని వెనకేసుకొచ్చే పరిస్థితి ఉండే అవకాశం లేదు.

**రెట్టించిన ఉత్సాహంతో మహారాష్ట్ర, ఝార్ఖండ్‌కు**

మరికొన్ని రోజుల్లో మహారాష్ట్ర, ఝార?ండ్‌లో కూడా ఎన్నికల నగారా మోగనుంది. ఇక్కడ బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఇప్పటికే సర్వేలు చెబుతున్నా.. ఈ ఫలితాలు ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ మిత్రపక్షాల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయవచ్చు. మహారాష్ట్రలో భాజపా ఇప్పటికే సర్వశక్తులు ఒడ్డి పోరాడేందుకు సిద్ధమవుతుంది. మరోవైపు ఝార?ండ్‌పై ఇప్పటికే బీజేపీ గురిపెట్టింది. ప్రధానే స్వయంగా ఇప్పటికే పలు మార్లు ఆ రాష్ట్రాన్ని సందర్శించారు. బంగ్లాదేశీయుల చొరబాట్లు, హిందువులపై దాడులు వంటి అంశాలను అక్కడ పార్టీ ఆధారంగా చేసుకొని ప్రచారం చేస్తోంది. దీనికి తోడు హేమంత్ సొరెన్ అవినీతి కేసులో అరెస్టు కావడం వంటివి కూడా ఇండియా కూటమికి ప్రతికూలంగా మారవచ్చు. మొత్తం మీద ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓ రాష్ట్రంలో అధికారం దక్కినా.. కీలకమైన హర్యానాలో రాణించకపోవడం పెద్ద ఎదురుదెబ్బనే చెప్పాలి.

# భౌతికశాస్త్రంలో ఇద్దరికి నోబెల్

● హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు పురస్కారం ● ఈనెల 14 వరకు కొనసాగనున్న నోబెల్ పురస్కారాలు ● రేపు రసాయనశాస్త్రం విభాగంలో ఎంపిక ● గురువారం సాహిత్య విభాగంలో విజేతల ప్రకటన



స్టాక్‌హోం: భౌతికశాస్త్రంలో విశేష కృషి చేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె.హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లు ఈ పురస్కారం అందుకోనున్నారు. ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లతో మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు గానూ ఈ అత్యున్నత పురస్కారం వరించింది. స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలను ప్రకటించింది. గతేడాది (2023) భౌతికశాస్త్రంలో ఈ పురస్కారం ముగ్గురిని వరించింది. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల కదలికలను శోధించిన ఫ్రాన్స్ శాస్త్రవేత్త పియర్ అగోస్తి, హంగేరియన్ సంతతి వ్యక్తి ఫెరెంక్ క్రౌజ్, ఫ్రాన్స్-స్వీడన్ శాస్త్రవేత్త యాన్ ఎల్ హ్యూలియర్‌లు ఆ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901 నుంచి ఇప్పటివరకు 117సార్లు భౌతికశాస్త్రంలో నోబెల్ ప్రకటించారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. నేడు భౌతికశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడించారు. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి, అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10లక్షల డాలర్లు) నగదు అందుతుంది. డిసెంబర్ 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

# ఎన్నికల్లో గెలిస్తే పుతిన్‌ను కలవను

● అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్



వాషింగ్టన్: అమెరికాలో వచ్చే నెల అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆమె రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే రష్యా- ఉక్రెయిన్‌ల శాంతి చర్చల్లో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలవబోనని ప్రకటించారు. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో వారి మధ్య శాంతి చర్చల్లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుస్తారా అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆమె ఈమేరకు బదులిచ్చారు.

# మోడీజీ.. యుద్ధాన్ని ముగింపునకు మద్దతివ్వండి

● ప్రపంచ నేతలలో భారత ప్రధాని మోడీ ముఖ్యమైన నేత
● యుద్ధం ముగింపునకు భారత్ నాయకత్వం అత్యంత అవసరం : ఎహూద్ ఓల్మెర్ట్

టెల్ అవీవ్: ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టడుకుతుంది. ఈ ఘర్షణలు ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది. ఈక్రమంలో ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహూద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముంగించాలనే పిలుపునకు భారత ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు ఇస్తారని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. అంతర్జాతీయ నాయకులలో భారత ప్రధాని ముఖ్యమైన నాయకుడని ఓల్మెర్ట్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్- హమాస్‌ల సమస్యను పరిష్కరించేందుకు భారత్ నుంచి మద్దతు అవసరం. భారత్ అపారమైన, ముఖ్యమైన అత్యంత గౌరవనీయమైన దేశం. యుద్ధ ముగింపునకు ఆ దేశ నాయకత్వం మాకు, పాలస్తీనియన్లకు అత్యంత అవసరం ' అని ఆయన పేర్కొన్నారు. యుద్ధం ముగించాల్సిన సమయం వచ్చిందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. 'మేము హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశాం. గాజాలోని అనేక సొరంగాలను ధ్వంసం చేశాం. ఇజ్రాయెల్‌కు చెందినవారు ఎంతోమంది ఇప్పటికీ హమాస్ చేతిలో బందీలుగా ఉన్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి యుద్ధాన్ని ఆపవలసి వస్తే.. అది కచ్చితంగా చేయాలి' అని ఆయన వెల్లడించారు. గత ఏడాది అక్టోబరు 7న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,200 మంది మృత్యువాత పడగా.. 250 మంది బందీలుగా తీసుకెళ్లారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది.

# ఇంద్రకీలాద్రిపై జనసంద్రం





## దుర్గమ్మ చెంత దసరా ఉత్సవాల హేళ


కనకదుర్గమ్మ దేవస్థానం ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ నగరంలో కృష్ణా నది ఒడ్డున ఇంద్రకీలాద్రి పర్వతం మీద ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండో పెద్ద దేవాలయం. అమ్మవారు ఇక్కడ స్వయంభువుగా వెలిశారు. విజయవాడ పేరు చెప్పగానే కనక దుర్గ ఆలయం గుర్తుకు వస్తుంది. వ్యాస మహర్షి రచించిన శ్రీ దేవి భాగవతంలో వివరించిన ప్రకారం దుర్గా మాతను మహిషాసుర మర్దిని అని కూడా అంటారు. మహిషాసురుడు అనే రాక్షసుడిని వధించినందునే అమ్మవారికి ఆ పేరు వచ్చిందని పురాణాల ద్వారా తెలుస్తోంది.

ఈ పర్వతం మీద అర్జునుడు శివుని కొరకు తపస్సు చేసి పాశుపతాస్త్రాన్ని సంపాదించాడని ప్రతీతి. ఇక్కడే అర్జునుడు శివపార్వతులతో యుద్ధం చేసాడని నమ్మకం. ఆ స్థలం లోనే కనకదుర్గ ఆలయం వెలసిందని నమ్మకం. స్థానికంగా వాడుకలో ఉన్న కథనం ప్రకారం, అసలు ఆలయం కొండ మీద ఉందని, సామాన్య మానవులకు కనిపించదని, ఇప్పుడు వున్న ఆలయం మానవుల కోసం నిర్మించబడిందని అంటారు. దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఆలయాల్లో ఒకటైన దుర్గా మల్లేశ్వర దేవాలయాన్ని 8వ శతాబ్దంలో నిర్మించినట్లు కొన్ని ఆధారాలున్నాయి. అయితే ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి మరికొన్ని కథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇంద్రకీలాద్రి కొండ అప్పట్లో మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకూ విస్తరించి ఉండేదనీ, చుట్టుపక్కల సుమారు పది కిలోమీటర్ల మేర దట్టమైన అడవి ఉండేదనీ ఓ కథనం. మధ్యలోకి కృష్ణానది ప్రవాహం రావడంతో...కొండ మధ్యలో బెజ్జం ఏర్పడిందనీ, ఆ తర్వాత రూపుదాల్చిన పీఠభూమిలోనే విజయవాడ నగరం వెలసిందనీ చరిత్రకారులు చెబుతారు. అందుకే, బెజవాడను మొదట్లో 'బెజ్జంవాడ' అని పిలిచేవారట. ఆరోజుల్లో, ఇంద్రకీలాద్రికి వెళ్లడానికి కనీసం నడకదారి కూడా ఉండేది కాదట 1906 నాటికి ఇక్కడో చిన్నగుడి ఉన్నట్టు తెలుస్తోంది. అభిషేకాలూ అర్చనలూ లేవు కానీ, దీపం మాత్రం వెలిగించేవారు. క్రూరమృగాల బారిన పడతామేమో అన్న భయంతో అర్చకులు బిక్కుబిక్కుమంటూ ఇంద్రకీలాద్రికి వచ్చేవారట. 1992 ప్రాంతంలో కొండపైకి రహదారి ఏర్పాటైంది. ఆలయం చుట్టూ రాతికట్టడం నిర్మించారు. 2002లో ఆలయ గోపురానికి బంగారు కవచం తొడిగారు. గతంతో పోలిస్తే, 1990 నుంచీ దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

### ఇంద్రకీలాద్రి అనే పేరు ఎలా వచ్చింది

కిరాతార్జునీయం అనే సంస్కృత కావ్యంలో ఇంద్రకీల పర్వతంపై అర్జునుడికి, కిరాతుడి అవతారంలో ఉన్న శివుడికి మధ్య యుద్ధం జరిగింది. అయితే ఇంద్రకీల పర్వతం గురించి దేశవ్యాప్తంగా ప్రజల్లో అనేక అభిప్రాయాలున్నవి. కిరాతార్జునీయాన్ని వ్రాసిన భారవి ఉత్తరభారత దేశానికి చెందినవాడు కనుక, తన ప్రకారం ఇంద్రకీల అనగా హిమాలయాల్లో భగీరథ నది (గంగా నది) ఒడ్డున ఉన్న పర్వతమని, పూర్వం కవులు సర్వసాధారణంగా తమ కావ్యాల్లో స్థానికంగా లేక చేరువలో ఉన్న భౌగోళిక ప్రదేశాలను మాత్రమే పేర్కొనేవారని పలువురి అభిప్రాయం. కిరాతార్జునీయాన్ని శ్రీనాధుడు తెలుగులోకి అనువదించి విజయవాడ నగరంలో కృష్ణానది ఒడ్డున ఉన్న కొండని ఇంద్రకీలాద్రిగా భావించి, శివుడిని బోయవాడి అవతారంలో పరిచయం చేయడం వలన తెలుగువారు కిరాతార్జునీయం కథ విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరిగిందని నేటికీ భావిస్తున్నారు.





దేవి భాగవతం ప్రకారం విజయవాడ కనక దుర్గమ్మ ఆలయాన్ని అర్జునుడు నిర్మించినట్లు తెలుస్తోంది. పాండవుల్లోని అర్జునుడు ఇంద్ర కీలాద్రి దగ్గర తపస్సు చేసి పరమేశ్వరుని నుంచి పశుపతాస్త్రాన్ని పొందుతాడు. తాను చేసే యుద్ధంలో విజయం దక్కాలని పరమేశ్వరుడిని కోరతాడు. అందుకే ఈ ఊరికి విజయవాడగా పేరొచ్చింది. అలాగే కిరాతార్జునీయాన్ని కన్నడ భాషలోకి అనువదించటాన కర్నాటక రాష్ట్రంలో కొప్పల్ జిల్లాలో పల్కిగుండు అనే కొండ ప్రదేశం ఈ పేరున ఉంది. బౌద్ధ మతం, హిందూ ధర్మం విరాజిల్లుతున్న ఇండొనేషియా దేశంలోని హిందువులు అక్కడ ఉన్న ఒక పర్వతాన్ని ఇంద్రకీల పర్వతంగా భావిస్తున్నారు.

### పెంకి గుర్రంతో బయలు దేరిన రాకుమారుడు

పూర్వం విజయవాటికపురిని పరిపాలించే మాధవ వర్మ తన రాజ్యంలో ధర్మం నాలుగు పాదాల నడిచేటట్లుగా ప్రజారంజకంగా పరిపాలిస్తూ ఉండేవాడు. ప్రజలు ఆయన చల్లని నీడలో సుఖశాంతులతో ఉండేవారు. ఒకరోజు రాకుమారుడు పెంకి గుర్రంతో కూడిన రథంతో బయలుదేరాడు. అయితే దాన్ని అదుపు చేయడం అంత సులభం కాదు. అది చాలా పొగరుబోతు. దీంతో రాజ భటులు వీధుల్లో హెచ్చరికలు చేస్తూ పరుగులు తీశారు. దురదృష్టవశాత్తు రాకుమారుని రథ చక్రాల కిందపడి ప్రమాదవశాత్తు ఓ బాలుడు మరణిస్తాడు.

### కుమారునికి మరణదండన విధించిన రాజు

బాలుని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరై తమకు న్యాయం చేయాలని రాజును ఆశ్రయిస్తారు. అప్పుడు జరిగిన ప్రమాదానికి తన కుమారుడే కారణమని గ్రహించి మాధవ వర్మ వారికి పుత్రశోకం కలిగించిన తన కుమారుడికి మరణ దండన విధిస్తారు.

### కనక వర్షం కురిపించిన అమ్మవారు

అంతట రాజు యొక్క ధర్మనిరతి మెచ్చిన అమ్మవారు ఆ బాలుని బతికించడమే కాకుండా విజయవాటిక పురమునందు కొన్ని ఘడియల పాటు కనక వర్షాన్ని కురిపిస్తుంది. ఆనాటి నుంచి విజయవాడలోని అమ్మవారిని కనకదుర్గా దేవిగా పూజించడం మొదలు పెట్టారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారికి స్వర్ణ కవచ అలంకారం కూడా చేస్తారు.

### ఇంద్రకీలాద్రి అనే పేరు ఇలా వచ్చింది?

కృతయుగానికి పూర్వం కీలుడు అనే యక్షుడు అమ్మవారిని గురించి తపస్సు చేసి, ప్రత్యక్షం చేసుకుని ఆమెను తన హృదయ స్థానంలో నిలిచి ఉండమని కోరాడు. అమ్మవారు కీలుని పర్వతంగా నిలబడమని, తాను కృతయుగంలో రాక్షస సంహారం చేసిన తరువాత ఆ పర్వతం మీద నిలిచి ఉంటానని మాటిచ్చింది. కీలుడు కీలాద్రిగా మారి అమ్మవారి కొరకు ఎదురుచూస్తూ ఉన్నాడు. ఇచ్చిన మాట ప్రకారం అసుర సంహారం చేసి అమ్మవారు మహిషాసుర మర్దిని రూపంలో ఇంద్రకీలాద్రిపై వెలసినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. అమ్మవారిని సేవించుకోవడానికి ఇంద్రాది దేవతలు ఇక్కడకు తరచూ రావడం వల్ల కీలాద్రి ఇంద్ర కీలాద్రిగా మారింది. ఆనాటి నుంచి ఈ పర్వతానికి ఇంద్రకీలాద్రి అనే పేరు వచ్చింది.

### పరవశింపజేసే అమ్మవారి విగ్రహం

ఆలయంలో అమ్మవారి విగ్రహం సుమారు నాలుగు అడుగుల ఎత్తు ఉంటుంది. మిరిమిట్లు గొలిపే ఆభరణాలు, పూలతో అలంకరించబడి ఉంటుంది. అమ్మవారి మూర్తికి ఎనిమిది చేతులు ఉన్నాయి. ఒక్కో చేతిలో ఒక్కో ఆయుధం ఉంటుంది. అమ్మవారు త్రిశూలంతో మహిషాసురుని గుండెలో పొడుస్తున్న భంగిమలో ఉంటుంది. ఈ ఆలయంలో వెలసిన మహిషాసురమర్ధిని తల్లి కనక వర్ణంతో వెలుగుతున్న కారణంగా కనక దుర్గ అయింది.

### శ్రీచక్ర ప్రతిష్ఠ చేసిన ఆదిశంకరులు

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం కృష్ణా నది ఒడ్డునే ఉన్న ఇంద్రకీలాద్రి పర్వతం పైన ఉంది. ఇక్కడ దుర్గాదేవి స్వయంభువుగా వెలసిందని క్షేత్ర పురాణం ద్వారా తెలుస్తోంది. ఆది శంకరా చార్యులవారు తమ పర్యటనల్లో ఈ అమ్మవారిని దర్శించి ఇక్కడ శ్రీచక్ర ప్రతిష్ఠచేసారని ప్రతీతి. ప్రతి సంవత్సరం కొన్ని లక్షలమంది ఈ దేవాలయానికి వచ్చి దర్శనం చేసుకొంటారు.

### వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ కనక దుర్గాదేవి అమ్మవారికి ప్రతి సంవత్సరం దసరా పండుగల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలలో అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనము ఇస్తారు. ఈ నవరాత్రుల్లో వచ్చే సప్తమి తిథి, మూలా నక్షత్రం రోజున అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా అమ్మవారికి విశేషంగా సరస్వతి దేవి అలంకరణ చేస్తారు. ఆ రోజున వేలాది మంది భక్తులు, విద్యార్థులు తరలివస్తారు. అంతేకాదు ఆరోజున అమ్మవారి సన్నిధిలో సామూహిక అక్షరాభ్యాసాలు కూడా జరుగుతాయి.


ఉత్సవాలు వేడుకలు దుర్గాష్టమి, మహర్నవమి రోజుల్లో అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చనలు జరుగుతాయి. ఇక చివరి రోజైన విజయదశమి రోజున అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవి అవతారంలో భక్తులను అలరిస్తారు. అదే రోజు సాయంత్రం కృష్ణా నదిలో తెప్పోత్సవం జరుగుతుంది. ఇంద్రకీలాద్రిపై జరిగే కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలను తిలకించేందుకు భారతదేశం నలుమూలల నుంచి ప్రజలు తండోపతండాలుగా వస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వారు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.



### భవాని దీక్షలు

కనకదుర్గమ్మ వారి భక్తులు భవాని దీక్ష పేరుతో మండలం పాటు దీక్ష వహించి అమ్మవారి సన్నిధిలో దీక్షలను విరమిస్తారు. కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆ తల్లిని దర్శించి తమ పిల్ల పాపలను చల్లగా కాపాడు తల్లీ అని వేడుకుంటారు. ఆ తల్లి కూడా అందరికీ చిరునవ్వుతో దర్శనమిచ్చి వరాలను ప్రసాదిస్తుంది. ఈ శరన్నవరాత్రుల్లో అమ్మవారిని దర్శనం చేసుకుందాం. అమ్మవారి అనుగ్రహానికి పాత్రులవుదాం. ఇంద్రకీలాద్రి పై దశావతారాల్లో అమ్మ దివ్యమంగళ స్వరూపాలను వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తున్నారు. భక్తులు అమ్మవారి దర్శనానికి విశేషంగా తరలివచ్చారు. దర్శనం కోసం ఏర్పాటు చేసిన ఐదు క్యూలైన్లలో రెండు క్యూ లైన్లు సామాన్య భక్తుల ఉచిత దర్శనం కోసం, వంద రూపాయల టికెట్ల ద్వారా దర్శించినందుకు టికెట్ల ద్వారా దర్శించుకునేందుకు ఒక వరుస, 300 రూపాయల టికెట్లతో దర్శించుకునే వారికోసం ఒక వరుస, మూడోది 500 రూపాయల క్యూ లైన్లుగా ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున తొమ్మిదో తేదీ మూలా నక్షత్రం రోజున మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఉత్సవాలు ముగిసేంతవరకు తొమ్మిది రోజులు దుర్గా ఘాట్ వద్ద కృష్ణమ్మకు నవ హారతులు కార్యక్రమం జరుగుతుంది. అమ్మవారి ఆలయంలోని ఆరో అంతస్తులో మూలవిరాట్టు మాదిరిగానే ఉత్సవ మూర్తిని కూడా అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు. లలితా సహస్ర నామ సహితంగా కుంకుమ పూజల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి పంచహారతులు అనంతరం ఉభయదాతలకు అమ్మవారి దర్శనం కలిపించారు. ఉత్సవాలు ప్రారంభం రోజున 56 మంది సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వహణ సేవా కమిటీని ప్రకటించింది. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు భక్తుల రద్దీ, ఏర్పాట్లను సమీక్షిస్తూ ఎవరికీ ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన సూచనలు చేస్తున్నారు. దర్శనం, సేవా టిక్కెట్లు, ప్రసాదాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

ఓం శ్రీ మాత్రే నమః









# ఆలయాలకు మదర్ డైయిరీ నెయ్యి, పాలు అందజేస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మదర్ డెయిరీ నెయ్యి, పాలు దేవాలయాలు, విద్యాసంస్థలకు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం హయత్నగర్ మదర్డెయిరీ కార్యాలయంలో జరిగిన చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్యతో కలిసి నూతన చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మిఠాయి తినిపించి కుర్చీలో కుర్చోబెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న మదర్డెయిరీని లాభాల్లో తీసుకురావడానికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. ఉద్యోగులు, కార్మికులు కలిసికట్టుగా పని చేస్తే మదర్డెయిరీ లాభాల బాటలో పయనిస్తుందన్నారు. మదర్డెయిరీ ఉత్పత్తులు నాణ్యతకు మరోపేరు అని అన్నారు. తెలంగాణాలోని దేవాలయాలు, ప్రభుత్వ విద్యా సంస్థలకు పాలు, నెయ్యి సరఫరా చేస్తామన్నారు. మదర్ డెయిరీ విషయంపై మరో మారు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని తెలిపారు. చైర్మన్, పాలకవర్గం సభ్యులు కష్టపడి రైతులకు మేలు జరిగేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మలారెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహనడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్గౌడ్, మదర్డెయిరీ ఎండీ కృష్ణ, పాలకవర్గం సభ్యులు జయశ్రీ, సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, జలేందర్రెడ్డి, అలివేలు, శ్రీధర్‌రెడ్డి, పాండు, రాంరెడ్డి, ప్రభాకర్రెడ్డి, శ్రీశైలం, నర్సింహులు, జంగయ్య, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల గుండె చప్పుడు మోడీ

● ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయి
● మోడీపై ప్రజలకున్న విశ్వాసమేంటో ఫలితాలే చెప్పాయ్
● జమ్మూలోని 43 అసెంబ్లీ స్థానాల్లో 29 బీజేపీ గెలుపు చారిత్రాత్మకం
● జమ్మూలో కాంగ్రెస్ ఒక్క స్థానంతోనే సరిపెట్టుకుంది
● కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్



ఢిల్లీ: హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించారు. జమ్మూ ప్రాంతంలో భాజపా విజయం చరిత్రాత్మకమైనదని.. గతంలో కన్నా ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. జమ్మూ ప్రజలు తమవెంటే ఉన్నారని మరోసారి నిరూపితమైందన్నారు. కాంగ్రెస్ విముక్త జమ్మూకశ్మీర్ సాధనలో విజయం సాధించామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతల మార్గదర్శనంలో జమ్మూకశ్మీర్లో నేతలంతా ఐక్యంగా కష్టపడి పనిచేశారని ప్రశంసించారు. ఇకపై జమ్మూకశ్మీర్ అభివృాఎద్ధి కోసం ప్రజలతో కలిసి మరింత కష్టపడి పనిచేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ ఆత్మవిశ్వాసాన్ని తగ్గించామంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. మోదీపై ప్రజలకున్న విశ్వాసమేంటో.. జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల ఫలితాలే స్పష్టం చేశాయి. ప్రజలు చూపించిన విశ్వాసంతోనే.. జమ్మూ ప్రాంతంలోని 43 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 29 స్థానాలు గెలుచుకుందన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలిచింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.


**హరియాణాలో అద్భుత విజయం థ్రిల్లా ఉంది: బండి సంజయ్**

హరియాణాలో మూడోసారి భాజపా అద్భుతమైన విజయం సాధించడం పట్ల కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదో థ్రిల్లాఉందన్నారు. హరియాణాలో కాంగ్రెస్ ఓటమితో వారి మోసపూరిత వ్యూహం బెడిసికొట్టిందన్నారు. తెలంగాణ, కర్ణాటకలో తప్పుడు వాగ్దానాలతో ఓటర్లను తారుమారు చేయగలిగారు గానీ వారు ప్రతి చోటా ప్రజలను మోసం చేయలేరని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత ఆవిరైపోయే కాంగ్రెస్ అబద్ధాలు, ప్రచారం, విభజన వ్యూహాలు, వాగ్దానాలకు ఓటర్లు పడబోరని గుర్తు చేశారు. కాంగ్రెస్ మోసపూరిత ఆట ముగిసిందని ఇప్పటికైనా తెలంగాణ, కర్ణాటకలో మేల్కొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హితవు పలికారు. హరియాణాలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు ప్రధాని మోదీపై విశ్వాసం ఉంచారన్నారు. ఈ సందర్భంగా హరియాణా సీఎం, ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

## మూసీ ప్రక్షాళన, మెట్రో రెండో దశకు

# సహకరించండి

● పలువురు కేంద్ర మంత్రులను కలిసిన తెలంగాణ సీఎం ● కేంద్రానికి సీఎం రేవంత్ స్పెషల్ రిక్వెస్ట్
● సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చాలని విజ్ఞప్తి



ఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్తో భేటీ అయ్యారు. రాష్ట్రనికి చెందిన కీలకమైన ప్రాజెక్టులపై కేంద్రమంత్రితో చర్చించారు. హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్ మూసీ సహా సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణం, మెట్రో రైలు విస్తరణకు సంబంధించి ప్రాజెక్టులపై రాష్ట్రనికి సహకరించాలని కోరారు. సీసీఎంపీని అమ్రూఎత్ 2.0 లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్రమంత్రిని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో ఏళ్లనాటి మురుగు శుద్ధి వ్యవస్థే ఉందని, ప్రస్తుత అవసరాలకు ఆ వ్యవస్థ ఏమాత్రం తగినట్లుగా లేదని వివరించారు. శివారు పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని తెలిపారు. సివరేజీ మాస్టర్ ప్లాన్లో భాగంగా హైదరాబాద్తో పాటు శివారు 27 పురపాలక సంఘాలను కలుపుకొని 7,444 కి.మీ. మేర రూ.17,212.69 కోట్లతో రూపొందించిన డీపీఆర్ను కేంద్ర మంత్రికి అందజేశారు. మూసీలో మురుగునీరు చేరకుండా ఉండేందుకు ట్రంక్ సీవర్స్ మెయిన్స్, లార్జ్ సైజ్ బాక్స్ డ్రెయిన్స్, కొత్త సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ. 4 వేల కోట్లతో రూపొందించిన మరో డీపీఆర్ను సైతం కేంద్ర మంత్రికి సమర్పించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశలో నాగోల్ - శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం - కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్ - పటాన్చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ. మేర విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ కారిడార్ల నిర్మాణ అంచనా వ్యయం రూ. 24,269 కోట్లలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం 50:50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్గా చేపట్టాలని కోరారు. దీనిపై త్వరలోనే డీపీఆర్ను సమర్పిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఎంపీలు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు

# స్వీకరించనున్న పట్నం మహేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి నేడు (బుధవారం) బాధ్యతలను స్వీకరించనున్నారు. శాసన మండలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉదయం 10 : 45 నిమిషాలకు ఆయన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,అధికారులు,మంత్రులు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయన బాధ్యతలను స్వీకరించనున్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న బతుకమ్మ పండుగలో మంత్రులు సైతం పాల్గొంటున్నారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి హాజరయ్యారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా ఉద్యోగులతో కలిసి మంత్రి సీతక్క బతుకమ్మ ఆడారు. సీతక్క స్వయంగా బతుకమ్మ పాట పాడి అందరిని ఆకట్టుకున్నారు. మంత్రి బతుకమ్మ పాటకి మహిళ ఉద్యోగినులు గొంతు కలిపారు. స్వయంగా మంత్రి సీతక్క బతుకమ్మ పాట పాడటంతో కోలాహాలంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు..సిఆర్‌డి కార్యాలయంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో కమిషనర్ అనితా రామచంద్రన్‌తో పాటు, భారీ సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న

# బతుకమ్మ పండగ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఘనంగా కొనసాగుతోంది. ఊరూవాడలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. చిన్నా, పెద్దా తేడాలేకుండా బతుకమ్మ ఉత్సవాల్లో మునిగితేలుతున్నారు తెలంగాణ ఆడపడుచులు. ఉదయాన్నే లేచి ఇళ్లు, వాకిలి శుభ్రం చేసుకుని పూజ చేస్తారు. ఆపై బతుకమ్మకు కావల్సిన పూలను సిద్ధం చేసుకుంటారు. ఇక సాయంత్రం అవుతుండగా బతుకమ్మను ఎంతో శ్రద్ధగా ఆకర్షణీయంగా ఉండేలా పేర్చుతారు. తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చుతూ సంతోషిస్తుంటారు మహిళలు. బతుకమ్మ పాట పాడుతూ బతుకమ్మను పేరుస్తుంటారు కొందరు మహిళలు. మొదటి రోజు ఎంగిలి బతుకమ్మతో బతుకమ్మ వేడుకలు మొదలవగా.. రెండో రోజు రెండు వరుసలతో, మూడవ రోజు మూడు వరుసలతో, నాలుగో రోజు నాలుగు వరుసలతో ఇలా ఒక్కో రోజు ఒక్కో విధంగా బతుకమ్మను పేర్చుతూ ఆడిపాడుతుంటారు. ఇక ఆరవ రోజు అలిగిన బతుకమ్మ అని పేరు. ఈరోజు బతుకమ్మను పేర్చరు. అలాగే ఎలాంటి నైవేద్యం కూడా సమర్పించారు. ఏడోరోజు వేపకాయ బతుకమ్మను సిద్ధం ముత్తయిదువ లేన మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.

# ప్రహసనం కాదు.. ప్రాధాన్యం

● కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న సీవీ ఆనంద్ ● ఆలస్యమైనా అందరినీ కలిసి వెళ్తున్న నగర కొత్వాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజలకు దూరం.. అధికారులకు భారం.. దూర ప్రాంతాల నుంచి వచ్చే బాధితులు.. సీపీని కలవడం ఓ ప్రహసనం.. గతంలో బంజారాహిల్స్‌ని కమాండ్కంట్రోల్ సెంటర్లో ఉన్న సిటీ పోలీస్ కమిషనరేట్ గురించి ఉన్న అభిప్రాయం ఇది. బషీర్బాగ్ నుంచి టీజీ ఐసీసీసీ (తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్)కి సీపీ కార్యాలయం మారిన తర్వాత ప్రజలు సీపీని కలవాలంటే చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. సామాన్య ప్రజలు సీపీ కలవడానికి ఐసీసీసీకి వెళ్లాలంటే సరైన రవాణా సౌకర్యం లేకపోవడమూ ఒక కారణం కాగా, ఎత్తయిన భవనం, అత్యాధునిక అద్దాల ఆకాశహర్మ్యం హై సెక్యూరిటీ హడావిడి.. హంగూ ఆర్భాటాలు, సీపీని కలవాలంటే సవాలక్ష ఆంక్షలు. దీంతో సీపీని కలవకుండానే సామాన్యులు వెనుదిరిగేవారు. ముందస్తుగా అనుమతి ఉన్నవారు, బడాబాబులు, రాజకీయ పలుకుబడి ఉన్నవారు మాత్రమే సీపీని కలిసే అవకాశం ఉందని, సామాన్యులు కలవడం కష్టమే అనే ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

**ప్రజా సమస్యలకు ప్రథమ ప్రాధాన్యం..**

రెండోసారి పోలీస్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన సీపీ సీవీ ఆనంద్ ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు.. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారు. సాధారణ ప్రజలకు ఎక్కువ సమయం అందుబాటులో ఉంటున్నారు.

ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాక.. అక్కడి సిబ్బందితో విసిగి వేసారిపోయిన సమస్య పరిష్కారం కాకపోవడంతో.. బాధిత ప్రజలు సీపీని కలిసి తమ సమస్యలు చెప్పుకొని ఫిర్యాదు చేయడానికి పోటెత్తున్నారు. రోజుకు 50 మందికిపైగా బాధితులు కమాండ్ కంట్రోల్ సెంటర్కు వచ్చి సీపీని కలిసి తమ బాధలు చెప్పుకుంటున్నారంటే అతిశయోక్తికాదు.

**అందరినీ కలిసి.. ఓపికతో విని..**

రోజు విడిచి రోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేకంగా సామాన్య ప్రజలను కలవడానికి సమయం కేటాయించారు సీపీ సీవీ ఆనంద్. ప్రతిఒక్క ఫిర్యాదుదారుడితో మాట్లాడి, వారి సమస్యలను ఓపిగా విని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు.

బాధితులు ఎక్కువ సంఖ్యలో వస్తుండటంతో రాత్రి 7 గంటల వరకూ ఉండి అందరినీ కలిసి, వారి సమస్యలు విన్న తర్వాతనే వెళ్తున్నట్లు తెలిసింది. దాంతో బాధిత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీపీ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్కు మారిన కొత్తలో పట్టుమని పది మంది కూడా సీపీని కలిసే పరిస్థితి ఉండేది కాదు.. ఇటీవలి వరకూ ఇదే పరిస్థితి కొనసాగింది.

ప్రస్తుత సీపీ ఆ పద్ధతిని మార్చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. పోలీస్స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాక.. ఇబ్బందులు పడే బాధితులు నేరుగా సీపీని కలిసి సమస్య విన్నవించి ఫిర్యాదు చేస్తున్నారు. ఒక భద్రత, భరోసాతో నగర ప్రజలు ఇప్పుడు ఎంతో నమ్మకంగా తమ బాధలు చెప్పుకోవడానికి సీపీ కార్యాలయానికి వెళ్తున్నారు. అయినప్పటికీ దూరాభారంతో కమాండ్ కంట్రోల్ సెంటర్కు రాలేకపోతున్న ప్రజల కోసం ప్రతి శుక్రవారం బషీర్బాగ్లోని సీసీఎస్ కార్యాలయంలో సీపీ అందుబాటులో ఉంటున్నారు.

# గరుడ వాహనంపై శ్రీవారు

● గరుత్మంతునిపై తిరుమాడవీధుల్లో ఊరేగిన దేవదేవుడు
● వెలకట్టలేని ఆభరణాలతో ఉత్సవమూర్తికి అలంకారం





తిరుపతి: కలియుగ ప్రత్యక్షదైవం, దేవదేవుడు తన ఇష్ట వాహనమైన గరుత్మంతునిపై తిరుమాడవీధుల్లో విహరించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని చూసి ఆధ్యాత్మిక తన్మయత్వం చెందారు. వేంకటగిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. సాక్షాత్తు వేంకటనాథుడే తన అనుంగు వాహనంపై తమను దీవించేందుకు రావడంతో భక్తుల ఆనందానికి అవధుల్లేవు. ఈ సేవలో మూల విరాట్ని అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, శ్రీవేంకటేశ్వర సహస్రమాల... తదితర వెలకట్టలేని ఆభరణాలతో ఉత్సవమూర్తిని అలంకరించడం విశేషం. గరుడునిపై మలయప్పస్వామిని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని విశ్వాసం. సౌపర్ణుడు అంటే విశేషమైన రెక్కలు కలవాడు. తన తల్లి వినత దాస్యాన్ని అంతంచేసేందుకు అమ్రూఎతభాండం తెచ్చిన కార్యశీలి. పక్షుల్లో రాజు వంటివాడు. అందుకే శ్రీమహావిష్ణువు గరుత్మంతుడిని వాహనంగా చేసుకున్నాడు. వైకుంఠంలో ఉన్న క్రీడాద్రిని భువిపై తీసుకువచ్చిన మహాబలవంతుడు. వైష్ణవాలయాల్లో మూలవిరాట్కు అభిముఖంగా ముకుళిత హస్తాలతో గరుత్మంతుడు ఉంటాడు.

వెకుంఠంలోని క్రీడాద్రిని ఆదివరాహస్వామి ఆజ్ఞ మేరకు గరుత్మంతుడు సువర్ణముఖి నది సమీపంలోకి తీసుకువచ్చి ప్రతిష్ఠించాడు.

అందుకనే కలియుగంలో సాక్షాత్తు వెకుంఠం నుంచి తీసుకువచ్చిన నివాసం కనుక శ్రీవేంకటేశ్వరస్వామి ఇక్కడే నివాసం ఏర్పరచుకొని తన భక్తులకు నిరంతరం దయామృతం ప్రసాదిస్తున్నాడు. గరుడవాహన వైభవాన్ని అన్నమయ్య ఇలా కీర్తించాడు.

ఓ గోవిందా! జీను వేసి వున్న బంగారు గరుడినిపై నీవు అధిష్ఠించిన సమయంలో రాక్షసుల గుండెలు భయంతో వణికిపోతాయి. అందరూ నీ మహిమలో మునిగిపోతారు స్వామీ!



**భక్తులతో తిరుమల కిటకిట ...**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి గరుడ వాహన సేవ నేపథ్యంలో తిరుమల గిరులు భక్తులతో కిక్కిరిశాయి. గరుడ వాహన సేవను వీక్షించేందుకు భక్త జనం భారీగా తరలివస్తున్నారు. మాడ వీధుల్లోని 231 గ్యాలరీలు నిండిపోయాయి. దీంతో శిలా తోరణం కూడలి నుంచి క్యూలైన్లోకి ప్రవేశించాలని తితిదే అధికారులు కోరుతున్నారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ, పాలు పంపిణీ చేస్తున్నారు. భక్తజనం గోవింద నామస్మరణలతో తిరుమల గిరులు మారుమోగుతున్నాయి.



గరుడోత్సవంలో భాగంగా సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు శ్రీమలయప్పస్వామి మాడవీధుల్లో విహరించనున్నారు. సుమారు 3.5 లక్షల మంది భక్తులు వాహన సేవను తిలకించేందుకు ఆస్కారం ఉంది. గ్యాలరీల్లో సుమారు రెండు లక్షల మంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు, గరుడ వాహన సేవకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తితిదే విస్తృత ఏర్పాట్లు చేసింది. గరుడ సేవకు 400లకు పైగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిన అధికారులు.. 3వేల ట్రిప్పులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.





# జనక అయితే గనక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



సుహాస్ హీరోగా తెరకెక్కిన 'జనక అయితే గనక' చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 12న విడుదల కాబోతుంది. 'దిల్‌రాజు ప్రొడక్షన్స్' బ్యానర్ పై హర్షిత్ రెడ్డి హన్షిత రెడ్డి ..లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమ వుతున్నాడు. ఇక ప్రమోషన్లలో భాగంగా మీడియాతో ముచ్చటించి పలు ఆసక్తికర విష యాలు పంచుకున్నాడు దర్శకుడు సందీప్ రెడ్డి. అవి మీకోసం ...

**'జనక అయితే గనక' ఐడియా ఎలా వచ్చింది?**

మా ఫ్యామిలీ నేను ఆఖరి సంతానం. మా అమ్మ నాన్న..లకి చాలా ఏళ్ళ తర్వాత పుట్టాను. నాలానే బయట ఫ్యామిలీస్లో.. కూడా ఇలా జరుగుతుం టుంది అని తర్వాత తెలిసింది. సో చిన్నప్పటి నుండి చూసిన పరిస్థితులు వంటివి ఆధారం చేసు కుని కాలానికి తగినట్టు ఈ కథ రాసుకున్నాను.

**ఇలాంటి కాన్సెప్ట్..లతో ఎక్కువగా బాలీవుడ్ సినిమాలు వచ్చాయి. ఆ సినిమాల స్ఫూర్తి కూడా ఉందా?**

బాలీవుడ్లో 'విక్కీ డోనర్' 'బదాయ్ హెూ' వంటి సినిమాలు వచ్చాయి. ఆయుష్మాన్ ఖురానా .. ఇలాంటి కథలతో సినిమాలు చేశారు. కానీ 'జనక అయితే గనక' పూర్తిగా మన నేటివిటీని దృష్టిలో పెట్టుకునే తీసిన సినిమా.


**'విక్కీ డోనర్' వంటి సినిమాలు తెలుగులో రీమేక్ చేసినా అవి ఇక్కడి ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేదు.. మరి ఈ సినిమా విషయంలో మీ కాన్ఫిడెన్స్ ఎలా ఉంది?**

కోవిడ్..కి ముందు ఆడియన్స్ టేస్ట్ వేరుగా ఉండేది. కానీ కోవిడ్ టైంలో బాగా అప్డేట్ అయ్యారు. అన్ని భాషల్లోని సినిమాలు చూసి.. కొత్త కంటెంట్ ఎక్కువగా కోరుకుంటున్నారు. సో ఆ కాన్ఫిడెన్స్ తో తీసిన సినిమానే ఇది. మాగురువు ప్రశాంత్ నీల్ కూడా తెలుగు ప్రేక్షకుల గురించి చాలా గొప్పగా చెబుతుంటారు. 'కొత్త ప్రయత్నాన్ని తెలుగు ప్రేక్షకులు రిసీవ్ చేసుకున్నట్టు ఎక్కడా రిసీవ్ చేసుకోరు' అని..!

**దిల్ రాజు బ్యానర్‌లో ఈ సినిమా చేయడం ఎలా అనిపించింది..?**

దిల్ రాజు కథ విన్న రోజు నుండి ఇప్పటివరకు చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ఆయన ఇన్పుట్స్ బాగా హెల్ప్ అయ్యాయి. ఎక్కడా రాజీ పడకుండా హర్షిత్, హన్షిత..లు సినిమాను నిర్మించారు. నా మొదటి సినిమాని ఇలాంటి బ్యానర్‌లో చేయడం చాలా సంతోషంగా ఉంది.

# "క" 'మాస్ జాతర' లిరికల్ సాంగ్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. "క" సినిమా నుంచి 'మాస్ జాతర' సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను సామ్ సీఎస్ మంచి బీట్‌తో కంపోజ్ చేశారు. సనాపాటి భరద్వాజ పాత్రుడు లిరిక్స్ అందించగా..దివాకర్, సామ్ సీఎస్, అభిషేక్ ఏఆర్ పాడారు. పొలాకి విజయ్ ది బెస్ట్ కొరియోగ్రఫీ చేశారు. హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు.

# 'అఘతియా' ఫస్ట్ లుక్



అనేక బ్లాక్ బస్టర్ హిట్‌లను నిర్మించిన వేల్స్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ డా. ఇషారి కె. గణేష్ ఇప్పుడు అనీష్ దేవ్ నేతృత్వంలోని వామ్ ఇండియాస్‌తో కలిసి జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ ప్రధాన పాత్రలో పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'అఘతియా' మూవీని నిర్మిస్తున్నారు. రాశిఖన్నాతో పాటు యూరోపి యన్ నటి మటిల్డా అమెరికన్ నటుడు ఎడ్వర్డ్ సోన్నెన్‌బ్లిక్ కీలక పాత్రలను పోషించారు. ప్రొడక్షన్ హౌస్‌లు తమ అప్ కమింగ్ "అఘతియా" ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. లీడ్ యాక్టర్స్, వారి ఇంటెన్స్ ఫేస్‌లతో ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ పోస్టర్ 'అఘతియా' మునుపెన్నడూ లేని సినిమా అనుభూతిని అందిస్తుందని సూచిస్తుంది. ప్రముఖ హాస్యనటులు యోగిబాబు, వి.టీ.వి. గణేష్, మొట్టా రాజేంద్రన్ రెడిన్ కింగ్స్లీ ముఖ్యమైన పాత్రలు పోషిస్తు న్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ప్రముఖ లిరిక్ రైటర్ పా.విజయ్. దీపక్ కుమార్ పతి సినిమా టోగ్రఫీని, శాన్ లోకేష్ ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మించిన "అఘతియా" ఎంటర్‌టై న్మెంట్ ఎలిమెంట్స్‌తో కూడిన ఫాంటసీ థ్రిల్లర్. ఈ పాన్-ఇండియా చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.


# 'యుఫోరియా' గ్లింప్స్ విడుదల

వైవిధ్యమైన సినిమాలు, భారీ చిత్రాలను తెరకెక్కించటంలో సెన్సేషనల్ డైరెక్టర్ గుణశేఖర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన డైరెక్షన్‌లో 'యుఫోరియా' అనే యూత్‌ఫుల్ సోషల్ డ్రామాని గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మించారు. ఈ సినిమాకి విఘ్నేష్, లిఖిత, పృథ్వీ, శ్రీనిక ప్రధాన తారాగణం కాగా.. భూమిక ముఖ్య పాత్రను పోషించారు. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను ప్రముఖ



నిర్మాత దిల్ రాజు, కే ఎల్ దామోదర ప్రసాద్ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ.. 'గుణ శేఖర్ మొదటి చిత్రం లాఠీ. అది చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. ఆయన ఎన్నో సక్సెస్‌లు చూశారు. ఫెయిల్యూర్స్ కూడా చూశారు. ఫెయిల్యూర్స్ తరువాత వచ్చే సక్సెస్, ఆ సక్సెస్ ఇచ్చే కిక్కు వేరేలా ఉంటుంది. యుఫోరియా గ్లింప్స్ అదిరిపోయింది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా ఉంది. నైట్ లైఫ్, డ్రగ్స్ ఇలా ఇప్పటి తరానికి తగ్గట్టుగా ఉంది. ఈ చిత్రంలో అందరూ కొత్త వాళ్లే నటిస్తున్నారు. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# పుష్ప- 2 ది రూల్ ఫస్టాఫ్ లాక్



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్ చిత్రం పుష్ప-2 దిరూల్. పుష్ప దిరైజ్ సాధించిన బ్లాకబస్టర్ విజయమే అందుకు కారణం. ఆ చిత్రంలోని ప్రతి అంశం సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకుంది. ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పుష్ప-2 గురించి ప్రతి అంశం సన్సేషనే.. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రం ఫస్ట్‌హాఫ్ లాక్ చేశారు.. ఈ ఫస్ట్‌హాఫ్ అద్భు తంగా వుందని, ప్రేక్షకులు ఎంత ఊహించుకున్నా అంతకు తగ్గేదేలేలా వుందని అంటున్నారు చిత్ర యూనిట్ సభ్యులు. ప్రస్తుతం ఈ చిత్రం బ్యాలెన్స్ షూటింగ్‌ను జరుపుకుంటునే మరోవైపు నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్, రెండు పాటలు ఎంతటి సంచలనం సృష్టించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో డిసెంబరు 6న పుష్ప-2 క్రియేట్ చేయబోయే రికార్డుల గురించి అందరి రెడీ కావాల్సిందే. అంతేకాదు ఈ చిత్రం రిలీజ్‌కు ముందే 1000 కోట్ల ప్రీరిలీజ్ బిజినెస్ పూర్తిచేసిందని అంటున్నాయి ట్రేడ్ వర్గాలు.

# ఎక్స్ ట్రార్డినరీ గా 'విశ్వం'



మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీనువైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్నిసమర్పిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాకి టెక్నీషియన్స్ అందరూ చాలా కష్టపడ్డారు. చాలా రిస్కీ ప్లేసెస్ లో ఈ సినిమాని షూట్ చేశాం. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమా ఇంత అద్భుతంగా వచ్చిందంటే వాళ్ళ హార్డ్ వర్క్ కే కారణం. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ సౌండింగ్ చాలా కొత్తగా ఉంది. ఎక్స్ ట్రార్డినరీ సాంగ్స్ ఇచ్చాడు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా ఇరగదీసాడు. తను చాలా పెద్ద మ్యూజిక్ డైరెక్టర్ అవుతాడు. గుహన్ గారితో ఎప్పటినుంచో వర్క్ చేయాలని అనుకున్నాం. ఈ సినిమాతో కుదిరింది. లొకేషన్స్, యాక్టర్స్‌ని చాలా అందంగా చూపిస్తారు. ఎక్స్ ట్రార్డినరీ అవుట్ పుట్ ఇచ్చారు. ప్రొడ్యూసర్స్ ఇద్దరికీ థాంక్స్ చెప్తున్నాను. డైరెక్టర్ శ్రీనుతో ఎప్పటినుంచో వర్క్ చేయా లని అనుకుంటున్నాను. టూ ఇయర్స్ బ్యాక్ ఒక ఫంక్షన్ లో కలిసాం. అప్పటినుంచి జర్నీ స్టార్ట్ అయింది. ఆయన స్క్రిప్ట్ చెప్తున్నప్పుడు నవ్వుతూనే ఉన్నాను. తన సినిమాలో ఎంత ఎంటర్‌టైన్మెంట్ ఆశిస్తారో అంత ఎంటర్‌టైన్మెంట్ ఇవ్వడానికి ఆయన స్క్రిప్ట్ మీద దాదాపు 7 నెలలు పని చేశారు. ఆయన సీన్ చెప్పినప్పుడే చాలా అద్భుతంగా పెర్ఫాం చేస్తారు. అక్టోబర్ 11న దసరాకి సినిమా రిలీజ్ అవుతుంది. థియేటర్లో కూర్చున్న ప్రతి ఒక్కరూ నవ్వు ఆగదు. యాక్షన్, కామెడీ, ఫన్ ఎక్స్ ట్రార్డిన రీగా వచ్చింది. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. ఒక మాట చెప్పగలను. శ్రీనువైట్ల ఈజ్ బ్యాక్ విత్ బ్యాంగ్. థాంక్ యూ సో మచ్' అన్నారు.

# "ఆదిపర్వం" ఫస్ట్ లుక్ రిలీజ్
## 31న థియేట్రికల్ రిలీజ్



రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్ టైన్ మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం "ఆదిపర్వం". ఈ సినిమాలో మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్యం ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా "ఆదిపర్వం" చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. "ఆదిపర్వం" సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. టాలెంటెడ్ యాక్ట్రెస్ మంచు లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా "ఆదిపర్వం" చిత్రంలో ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ఆసక్తికరంగా ఉండి ఆకట్టుకుంటోంది. ఇప్పటిదాకా మంచు లక్ష్మి చేయని, ఓ సరికొత్త పాత్రలో ఆమె ప్రేక్షకులను అలరించబోతున్నారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ - ముందుగా మంచు లక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్ టైన్ మెంట్స్ సహకారంతో నేను అనుకున్న స్థాయిలో ఒక గొప్ప చిత్రంగా "ఆదిపర్వం" ను మలిచానన్న సంతృప్తి మిగులుతోంది. మంచు లక్ష్మి, ఆదిత్యం ఓం, శివ కంఠమనినేని, ఎస్తేర్ పాత్రలకు జనం నీరాజనం పలుకుతారు. వాళ్ల పర్ ఫార్మెన్స్ మెమొరబుల్ గా ఉంటాయి. 1974-90 మధ్య కాలంలో జరిగిన యదార్థ ఘటనల సమాహారంగా ఈ సినిమాను రూపొందించాను. అమ్మోరు, అరుంధతి చిత్రాల తరహాలో దుష్టశక్తికి, దైవశక్తికి మధ్య జరిగే యుద్ధమే ఈ సినిమా.

# ఓదెల 2- ఓదెల విలేజ్ లో ఫైనల్ షెడ్యూల్ షూటింగ్



తమన్నా భాటియా, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ కొలాబరేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ సీక్వెల్ 'ఓదెల 2'లో మునుపెన్నడూ చూడని పాత్రలో మెస్మరైజ్ చేయడానికి రెడీగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీని అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్‌లుక్, పోస్టర్, బీహైండ్ ది స్క్రీన్ కంటెంట్‌తో సంచలనం సృష్టించింది. తన కెరీర్‌లో తొలిసారిగా తమన్నా ఈ సినిమాలో శివశక్తి (నాగ సాధు) పాత్రలో నటిస్తోంది. ఓదెల2 చివరి షెడ్యూల్ ఓదెల విలేజ్ లో జరుగుతోంది. మహాదేవుని ఆశీస్సులతో కాశీలో ప్రారంభమైన ఈ థ్రిల్లింగ్ సీక్వెల్ ఇప్పుడు ఓదెల మల్లన్న క్షేత్రంలో చిత్రీకరణ జరుగుతోంది. టీం ఐకానిక్ ఓదెల మల్లన్న ఆలయం, గ్రామంలోని అందమైన ప్రదేశాలలో కీలక సన్నివేశాలను షూట్ చేస్తోంది. తమన్నా, మురళీ శర్మ, హెబ్బా పటేల్, యువ, ఇతర నటీనటులు చిత్రీకరణలో పాల్గొం టున్నారు. తమన్నా మొదటి సారి ఓదెల విలేజ్‌లో షూటింగ్ చేస్తున్నారు. ఈ చివరి షెడ్యూల్‌ను రూపొందించడానికి సహకరించిన ఓదెల గ్రామస్తులకు మేకర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# 'లగ్గం' చీరల పండుగ



లగ్గం చిత్ర యూనిట్ వినూత్నంగా ప్రమోషన్స్ లో దూసుకెళుతోంది... ఈ క్రమంలో లగ్గం చీరల పండుగ పేరుతో రీల్ పెట్టు - చీర పట్టు అనే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఆసక్తి కలిగిన యువకులు ఇన్‌స్టాగ్రామ్ లో లగ్గం సినిమాకు సంభందించి పాటలకు గానీ లేదా టీజర్ లో డైలాగ్స్ కు గాని తమ స్టైల్ లో రీల్ లేదా యూట్యూబ్ షాట్ చేసి 8885050729 నెంబర్ కు పంపితే చీర ను గిఫ్ట్ గా పొందవచ్చు... అలాగే రీల్ ను తప్పకుండా వారి అకౌంట్ లో పోస్ట్ చేసి లగ్గం పేజీకి టాక్ చెయ్యాలి, బహుమతులు అందచేయడానికి లగ్గం యూనిట్ సిద్ధంగా ఉంది. ఇది తెలంగాణ నేపథ్యంలో జరిగే తెలుగు సినిమా. చిత్రంలో నటీనటులు పూర్తి తెలంగాణ యాస మాట్లాడకుండా వాడుక భాషలో మాట్లాడుతారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుంది. ఇది లగ్గం నామ సంవత్సరం కాబోతుందని దర్శకుడు ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల విడుదలైన టీజర్‌కు, పాటలకు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. పోస్ట్ ప్రొడక్షన్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న లగ్గం సినిమా అక్టోబర్ 25న వరల్డ్ వైడ్ ఏషియన్ సురేష్ ద్వారా గ్రాండుగా విడుదల కాబోతోంది.

# భారీ క్లైమాక్స్ షూటింగ్ జరుపుకుంటున్న "కోడి బుర్ర"

హీరో శ్రీరామ్ నటిస్తున్న కొత్త సినిమా "కోడి బుర్ర". అల్లుకున్న కథ అనేది ఈ సినిమా ఉపశీర్షిక. ఈ చిత్రాన్ని వీ4 క్రియేషన్స్ బ్యానర్ లో కంచర్ల సత్యనారాయణరెడ్డి, గట్టు విజయ్ గౌడ్, చిన్ని చందు, వట్టం రాఘవేంద్ర, సముద్రాల మహేశ్ గౌడ్ నిర్మిస్తున్నారు. చంద్రశేఖర్ కానూరి దర్శకత్వం వహిస్తున్నారు. శృతి మీనన్, ఆరుషి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కోడి బుర్ర సినిమా ప్రస్తుతం సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ భారీ



క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్సులు చిత్రీకరిస్తున్నారు. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని మూవీ టీమ్ చెబుతున్నారు. త్వరలోనే "కోడి బుర్ర" చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తామని దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ సందర్భంగా హీరో శ్రీరామ్ మాట్లాడుతూ - తెలుగు ఆడియెన్స్ కు దసరా శుభాకాంక్షలు. "కోడి బుర్ర" సినిమాలో హీరోగా నటిస్తుండటం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మా మూవీ క్లైమాక్స్ షూట్ చేస్తున్నాం. ఇందులో భారీ యాక్షన్ సీక్వెన్సులు తెరకెక్కిస్తున్నారు. చాలా ఫాస్ట్ గా మూవీ షూటింగ్ చేస్తున్నాం. మా మూవీ యాక్షన్ థ్రిల్లర్ గా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. కథలో ఎన్నో మలుపులు ఉంటాయి. వాటిని ఇప్పుడే రివీల్ చేస్తే మీకు థ్రిల్ పోతుంది.


**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**